# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com

కాకినాడ | సంపుటి:01 | సంచిక:14 | శుక్రవారం | జనవరి 17 , 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Kakinada,Vijayawada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana




రాష్ట్ర వ్యాప్తంగా బిజెపి ఆధ్వర్యంలో సంవిధాన్ గౌరవ దివస్ 2




2

## 8వ వేతన సంఘం ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం

వేతన సంఘం సిఫార్సుల మేరకు వేతనాలు పెరగనున్నాయి

2026 జనవరి 1 నుంచి అమల్లోకి కొత్త వేతనాలు

కేంద్ర మంత్రివర్గం కీలక నిర్ణయాలు

శ్రీహరికోటలో మూడో లాంచ్‌ప్యాడ్ నిర్మాణానికి పచ్చజెండా

# నాలుగో స్థంభం నవ్వులపాలవుతోందా... చేస్తున్నారా..?




-పత్రికా విలువలంటే వంత పాడటమా....

-కొమ్ము కాయడం కూడా పద్దతేనా...

-ఇది అభిమానమా... అత్యుత్సాహమా...

-జర్నలిజం అంటే ఇలా దిగజారి పోవడమా...

-ఇదేనా వీరి అనుభవం...

-భావి భారతానికి వీరి ఆదర్శం పనికి వస్తుందా...

-సీనియారిటీ సిద్ధాంతాలంటే చూసి సిగ్గు పడాలే...

-ఏ ఎండకు ఆ గొడుగు పట్టడం కూడా జర్నలిజమేనా...

-మీ స్వామి భక్తి ఈ సమాజానికి నేర్పేదేమిటి.

-మరి పత్రికా ధర్మమంటే మేమిటో.. వీరేనా ప్రజా విశ్వాసాకులు...

-ఇలాంటి వాటితో ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయా..

-ఛీ.. ఛీ...ఇదేమి సిగ్గులేని జర్నలిజం...

(రామమోహన్ రెడ్డి, సంపాదకులు)

దేశ భౌగోళిక నిర్మాణం లో నాలుగో స్తంభాలది కీలక పాత్ర.ఈ నాలుగు స్తంబాలలో ఏ స్తంభం వైఫల్యం చెందిన ,పెడదొరని పట్టిన అయ్యో నాలుగో స్తంభం చూస్తుంది రా బాబు మన బండారాలు బైట పడితే బ్రతుకు ఛిద్రం అవుతుందనే భయం వెన్నులో పుట్టేది.అదే జర్నలిజం. అందుకే ఏ వ్యవస్థ గాడి తప్పిన ప్రశ్నిస్తుంది గొంతెత్తి మొత్తుకొంటోంది.. ప్రజలను చైతన్య పరుస్తుంది.ఇది ఒకనాటి పరిస్థితి. వర్తమాన కాలం లో నాలుగో స్తంభం నవ్వుల పాలవుతుంది.విలువలు దిగజారి పోతున్నాయి. పోయేలా చేస్తున్నారు.ప్రభుత్వం ఏర్పడాలన్న,ప్రజలకు మంచి చేయకపోతే ప్రతిపక్ష పాత్ర పోషించి తరువాతి కాలంలో ప్రభుత్వాల మార్పును కూడా చేసే స్థాయిలో నాలుగో స్తంబమైన జర్నలిజం ఉండేది.

పెరిగిన పరిజ్ఞానం సాంకేతిక జోడించుకుని ప్రసార మాద్యమాలు పెరిగాయి. పెరిగిన ప్రసార మాధ్యమాలు ప్రజలను ఏ వైపు నడిపిస్తున్నాయో అర్థం కాని పరిస్థితి నేడు నెలకొన్నది. అందుకే ప్రజావ్యతిరేకతను గాని,ప్రజాచైతన్యాన్ని గాని గుర్తించ లేని గుడ్డి వ్యవస్థ గా గాడి దప్పి గాడిద చాకిరి చేయడానికి సిద్దమైనది. అసలు ఈ భావదారిద్రం రాష్ట్ర విభజన తరువాత మరింత ఎక్కువగా పెరిగి పోయింది.కులానికి ఒకటి, వర్గానికి ఒక మీడియాగా విడిపోయి జెండా అజెండా లు మరిచి పార్టీల ఎజెండా ను భుజాన వేసుకుని పైకి మాత్రమే తాము ప్రజా సమస్యల కోసం పరితపిస్తున్నామని చెప్పుకుంటూ పబ్బం గడుపుకుంటూ ప్రజాజీవనాన్ని ఓ రకంగా అస్తవ్యస్తం చేస్తున్నాయి. ఇది ముమ్మాటికీ నిజం దీనిని ఎవడు కాదని నిరూపించే దమ్ము లేదు. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న పత్రికలు ప్రజాస్వామ్య వ్యవస్థ కు విఘాతం కలిగిస్తుంటే ప్రసార మాధ్యమాలు పెను ప్రమాదం గా మారిన నేపథ్యంలో కట్టడి చేయలేని సోషల్ మీడియా తో ప్రజలు కూడా తమ అభిమతాన్ని స్పష్టంగా తెలియ పరచక కుండా మౌనం దాల్చుతు న్నారు.పత్రికొక్కటున్న పదివేల సైన్యము, పత్రికొక్కటున్న మిత్రకోటి, ప్రజలకు రక్ష లేదు పత్రిక లేనిచో... " అని అన్నారు ఆనాడు పెద్దలు.

ఎడిటరైనవాడు బిడియము చూపుచో ధాటి తగ్గు వృత్తి ధర్మమందు, కడుపుకూటి రాత కక్కుర్తి రాతరా' "నిజము కప్పిపుచ్చి నీతిని విడనాడి స్వామి సేవ సేయు జర్నలిస్టు తార్చువాని కంటే తక్కువ వాడురా" అని జర్నలిజం లో ఓ ప్రభంజనం సృష్టించిన వారు ఆనాడే అన్నారు. ఇప్పుడు ఆనాటి పెద్దలు చెప్పిన విదంగా పరిస్థితి ఏర్పడింది. ఒక పత్రికా సంపాదకుడు ఏ విధమైన సమస్యలకోసం తన అక్షర జ్ఞానంతో పోరాడలో తెలియక తెలిసిన ఎవరి పార్టీ జెండానో తన భుజాన వేసుకుని ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై సుప్రీం కోర్టు ను ఆశ్రయిస్తే అక్కడ చీవాట్లు తప్పని పరిస్థితి. ఇక్కడ ప్రధానంగా గమనించాల్సిన విషయం ఏమిటంటే ఏ వ్యక్తికయిన స్వామి భక్తి ఆ నాయకుడి పట్ల ఎనలేని అభిమానం ఉండచ్చు.

మిగతా 2లో



## ఈ నెల 18న చంద్రబాబు ఇంటికి వెళుతున్న అమిత్ షా

-ఉండవల్లిలోని చంద్రబాబు నివాసానికి వెళ్లనున్న అమిత్ షా

-అమిత్ షాకు హైలెవెల్ డిన్నర్ ఏర్పాటు చేస్తున్న చంద్రబాబు

-19న దావోస్ కు బయల్దేరుతున్న చంద్రబాబు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

కూటమి ప్రభుత్వం కొలువైన నేపథ్యంలో... రాష్ట్రంలో బీజేపీ అగ్రనేతలు, కేంద్ర మంత్రుల పర్యటనలు కొనసాగుతూ ఉన్నాయి. ఇటీవలే ప్రధాని నరేంద్ర మోదీ కూడా ఏపీలో పర్యటించి, పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ క్రమంలో కేంద్ర హోంమంతి అమిత్ షా ఏపీకి వస్తున్నారు. ఈ నెల 18న అమిత్ షా ఏపీకి వస్తున్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర బీజేపీ అధికారికంగా ప్రకటించింది.తన పర్యటనలో భాగంగా... ఈ నెల 18న (శనివారం) అమిత్ షా ఏపీకి చేరుకుంటారు. ఆ రాత్రి ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో ఆయనతో భేటీ అవుతారు. అమిత్ షాకు చంద్రబాబు హైలెవెల్ డిన్నర్ ఇవ్వబోతున్నారు. అనంతరం అమిత్ షా విజయవాడలోని హోటల్లో బస చేస్తారు. గన్నవరం సమీపంలో నిర్మించిన ఎన్డీఆర్ఎఫ్, ఎన్ఐడీఎం కార్యాలయాలను జనవరి 19న ఆయన ప్రారంభిస్తారు. అక్కడ ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తారు. ఈ కార్యక్రమం ముగిసిన తర్వాత చంద్రబాబు దావోస్ పర్యటనకు బయల్దేరుతారు.

## విజన్ డాక్యుమెంట్ 2047 ద్వారా రాష్ట్ర ప్రగతికి ప్రణాళికలు


-సంపద సృష్టిస్తాం - ప్రజల ఆదాయం పెంచుతాం

- డాక్యుమెంట్-2047 తో గేమ్ ఛేంజర్

-గత ప్రభుత్వ హయాంలో ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం: సీఎం చంద్రబాబు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

గత ప్రభుత్వ హయాంలో ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అయిందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరోపించారు. అమరావతిని భ్రష్టు పట్టించారని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్‌కు పోలవరం జీవనాడి అని చెప్పారు. కానీ వైఎస్సార్సీపీ పాలనలో పోలవరాన్ని గోదావరిలో కలిపారని ఆక్షేపించారు. స్థానికులు రాష్ట్రంలో పెట్టుబడులకు వెనకాడే పరిస్థితి నెలకొందని వాపోయారు. తెలంగాణకు హైదరాబాద్ ద్వారా అత్యధిక తలసరి ఆదాయం వస్తోందని వివరించారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర వృద్ధిరేటుపై చంద్రబాబు ప్రజంటేషన్ ఇచ్చారు.సంపద సృష్టిస్తాం ఆదాయం పెంచుతామని చంద్రబాబు చెప్పారు. అభివృద్ధి వల్ల సంపద వచ్చి ప్రభుత్వ ఆదాయం పెరుగుతుందన్నారు.




మిగతా 2లో

## ఛత్తీస్ గఢ్-తెలంగాణ సరిహద్దులో భారీ ఎన్ కౌంటర్... 11 మంది నక్సల్స్ మృతి 2

# ఢిల్లీ ప్రజలు మాకు అవకాశమివ్వాలి



-తెలంగాణలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం...

-రైతులకు రూ.2 లక్షలు ఇచ్చామని, 55 వేల ఉద్యోగాలు కల్పించామన్న సీఎం

-ఢిల్లీలోను అవకాశమిస్తే సంక్షేమ పథకాలు అమలు చేస్తామని వెల్లడి

-ఢిల్లీలో కాంగ్రెస్ గెలిస్తే సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్న రేవంత్ రెడ్డి



2 ఫోన్ ఇన్ విత్ పేరెంట్స్ నిర్వహించాలి:మంత్రి సీతక్క

ప్రజాభూమి

## చరిత్ర సృష్టించిన టీడీపీ... కోటి దాటిన సభ్యత్వాల సంఖ్య

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం సరికొత్త రికార్డు సృష్టించింది. గత ఏడాది అక్టోబర్ 26న టీడీపీ జాతీయ అధినేత చంద్రబాబు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, అండమాన్ లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. తాజాగా సభ్యత్వాలు తీసుకున్న వారి సంఖ్య ఒక కోటి మార్క్ ను దాటి చరిత్రను తిరగరాసింది. ఇప్పటివరకు 1,00,52,598 మంది టీడీపీ సభ్యత్వం తీసుకున్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు. 11 నియోజకవర్గాలు లక్ష సభ్యత్వాల మార్కును దాటాయి. 105 నియోజకవర్గాలు 50 వేల సభ్యత్వాల మార్కును దాటాయి. ఈ క్రమంలో, కోటి మంది సభ్యులతో తెలుగుదేశం పార్టీ అతి పెద్ద కుటుంబంగా అవతరించింది. టెక్నాలజీ అనుసంధానంతో సభ్యత్వ నమోదు కార్యక్రమం సులభమైంది.

## 8వ వేతన సంఘం ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం

న్యూఢిల్లీ:కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనదారులకు మోదీ సర్కార్ శుభవార్త చెప్పింది. లక్షలాది మంది ఉద్యోగుల జీతాలు, విశ్రాంత ఉద్యోగుల పింఛన్లు పెంచేందుకు 8వ వేతన సంఘం ఏర్పాటు చేస్తున్నట్లు గురువారం ప్రకటించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో దిల్లీలో సమావేశమైన కేంద్ర మంత్రివర్గం ఈమేరకు నిర్ణయం తీసుకున్నట్లు సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు."1947 నుంచి ఇప్పటివరకు 7 వేతన సంఘాలు ఏర్పాటు అయ్యాయి. జాప్యానికి తావులేకుండా వేతన సంఘాలు ఏర్పాటు చేయాలని ప్రధాన మంత్రి సంకల్పించుకున్నారు. అందుకు అనుగుణంగానే ఈ నిర్ణయం తీసుకున్నాం. ప్రస్తుతం ఉన్న పే కమిషన్ 2016లో ఏర్పాటు అయింది. ఆ వేతన సంఘం గడువు 2026లో ముగుస్తుంది. ఆ గడువుకన్నా ముందే, 2025లోనే 8వ వేతన సంఘం ఏర్పాటు చేయడం ద్వారా సరిపడా సమయం దొరుకుతుంది. 7వ పే కమిషన్ గడువు ముగియడానికి ముందే వేతనాల పెంపుపై సిఫార్సుల పొందేందుకు వీలు కలుగుతుంది. కొత్త కమిషన్‌కు ఛైర్మన్, ఇద్దరు సభ్యులను త్వరలోనే నియమిస్తాం" అని కేంద్ర మంత్రి తెలిపారు.కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు, భత్యాలు ఎంత ఉండాలో నిర్ణయించడంలో వేతన సంఘం కీలక పాత్ర పోషిస్తుంది. ప్రస్తుత ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని- ప్రస్తుతమున్న జీతాలు, పింఛన్లను ఎంత మేర పెంచాలో ప్రభుత్వానికి సిఫార్సు చేస్తుంది. ఈ నివేదిక ఆధారంగా కేంద్ర ప్రభుత్వం వేతన సవరణ చేపడుతుంది.ఆంధ్రప్రదేశ్ లోని శ్రీహరికోట అంతరిక్ష పరిశోధన కేంద్రం-షార్‌లో మూడో లాంచ్‌ప్యాడ్ నిర్మాణానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపినట్లు అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఇందుకోసం రూ.3,985కోట్లు ఖర్చు చేయనున్నట్లు చెప్పారు. భారీ ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రవేశపెట్టగల నెక్స్ట్ జనరేషన్ లాంచ్ వెహికిల్-ఎన్‌జీఎల్‌వీ ప్రయోగాలకు వీలు కల్పించే కొత్త లాంచ్‌ప్యాడ్ నిర్మాణాన్ని రోదసీ పరిశోధన రంగానికి అవసరమయ్యే మౌలిక వసతుల అభివృద్ధిలో కీలక మైలురాయిగా అభివర్ణించారు.కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ఓ ప్రకటన ప్రకారం- భారత్ త్వరలో చేపట్టబోయే మానవ సహిత అంతరిక్ష ప్రయోగాలకు షార్‌లో కొత్తగా నిర్మించబోయే లాంచ్‌ప్యాడ్ ఉపకరించనుంది. ఎన్‌జీఎల్‌వీ ప్రయోగాలు మాత్రమే కాక- సెమీక్రయోజనిక్ స్టేజ్‌తో కూడిన ఎల్‌వీఎమ్3 ప్రయోగాలకూ వేదిక కానుంది. నాలుగేళ్లలో మూడో లాంచ్ ప్యాడ్ నిర్మాణం పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

## ఢిల్లీ ప్రజలు మాకు అవకాశమివ్వాలి

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

తెలంగాణలో తాము ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని ఢిల్లీ ప్రజలను ఉద్దేశించి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీని అమలు చేశామని, 55 వేల ఉద్యోగాలు కల్పించామని, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని వెల్లడించారు. ఢిల్లీలోనూ తమకు అవకాశమిస్తే సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు.ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రజలకు ఇచ్చిన హామీలకు సంబంధించి పోస్టర్లను సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణలో విజయవంతంగా హామీలను అమలు చేస్తున్నామన్నారు. రైతులకు రుణమాఫీ చేశామన్నారు. నరేంద్రమోదీ, అరవింద్ కేజ్రీవాల్... వీరి పేర్లు మాత్రమే వేర్వేరు అని, కానీ అబద్ధాలు చెప్పడంలో ఇద్దరూ ఒకటే అన్నారు. ఢిల్లీలో కాంగ్రెస్ గెలిస్తే 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామని, రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని కాంగ్రెస్ హామీలు ఇచ్చింది. అలాగే ఉచిత రేషన్ కిట్లు, నిరుద్యోగ యువతకు ప్రతి నెల రూ.8,500, మహిళలకు ప్రతి నెల రూ.2,500 ఆర్థిక సాయం, రూ.25 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమా వంటి హామీలు ఇచ్చింది.

## రాష్ట్ర వ్యాప్తంగా బిజెపి ఆధ్వర్యంలో సంవిధాన్ గౌరవ దివస్

### బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

సమ్విధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమ బృందం ప్రతినిధులతో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి సమావేశమయ్యారు.సంవిధాన్ గౌరవ దివస్ కార్యాచరణ కు ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, కర్ణాటక, అండమాన్ నికోబార్ రాష్ట్రాల ఇంచార్జ్ ఎన్ మహేష్ ముఖ్య అతిథి గా హాజరైయ్యారు.సంవిధాన్ కార్యక్రమం క్షేత్ర స్థాయిలోకి తీసుకుని వెళ్ళేందుకు బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి ఆధ్వర్యంలో కార్యక్రమం రూపకల్పన చేశారు.

పలు ప్రాంతాల్లో దళిత యువకులు తో సహపంక్తి భోజనాలు,పోలింగ్ బూత్ స్థాయి లో సంవిధాన్ కార్యక్రమాలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్ జీ కార్యక్రమం ఏర్పాటు ఎలా ఉండాలి అనే విషయాలను వివరించారు.సమావేశంలో సంవిధాన్ కార్యక్రమం రాష్ట్ర ఇంఛార్జి లు గుడిసె దేవానంద్,శరణాల మాలతీ రాణి తదితరులు పాల్గొన్నారు

## ఫోన్ ఇన్ విత్ పేరెంట్స్ నిర్వహించాలి:మంత్రి సీతక్క

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్

అంగన్వాడీ సేవలపై చిన్నారుల పేరెంట్స్ ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని, ప్రతి నెలలో ఒకసారి ఫోన్ ఇన్ విత్ పేరెంట్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. గురువారం ఎర్ర మంజిల్‌లోని మిషన్ భగీరథ కార్యాలయంలో పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పనుల పురోగతి, నూతన ప్రణాళికలు, పనితీరు మెరుగుదలపై చర్చించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ ప్రజాపాలనలో ప్రజల సంక్షేమమే లక్ష్యమన్నారు. అర్హులైన ప్రతి గర్భిణీ, బాలింత, చిన్నారికి పౌష్టికాహారం అందించేందుకు జిల్లా సంక్షేమ అధికారులు కృషి చేయాలన్నారు.మంత్రి సీతక్క మాట్లాడుతూ తల్లి దండ్రుల అభిప్రాయాల మేరకు అంగన్వాడీ సిబ్బందిపై చర్యలు ఉంటాయని, అంగన్వాడీకి వచ్చే గర్భిణీలు కింద కూర్చోవడానికి ఇబ్బందులు పడుతున్నారని, వారి ఇబ్బందులను తొలగించే విధంగా అంగన్వాడీ కేంద్రాల్లో బెంచీలు ఏర్పాటు చేయాలని తెలిపారు. దివ్యాంగుల పరికరాల కోసం తెలంగాణ చరిత్రలో ఎప్పుడు లేనట్టుగా రూ.50 కోట్లు ఖర్చు చేస్తున్నామని, ప్రతి నియోజకవర్గంలో డ్రైవ్ నిర్వహించి దివ్యాంగులకు పరికరాలను అందజేస్తామని చెప్పారు. అధికారులంతా నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని, ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా స్వేచ్ఛగా, నిర్భయంగా పని చేయండని స్పష్టం చేశారు.మా మెప్పుకోసం వాస్తవాలను దాచి పెట్టొద్దని..అధికారులు, అమాత్యులు వేరు వేరు కాదన్నారు. మీరు పొరపాట్లు చేసి మమ్మల్ని ఇబ్బందుల పాలు చేయవద్దన్నారు. ఎవరూ తప్పులు చేయొద్దు, జైలు పాలు కావద్దని సూచించారు. కింది ఉద్యోగులతో సంప్రదింపులు జరపండి, వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో పెండింగ్ బిల్లుల చెల్లింపు ప్రక్రియ ప్రారంభమైందని, ఉపాధి హామీ పథకం రూ. 300 కోట్ల బిల్లులను విడుదల చేశామని, మల్టీ పర్పస్ వర్కర్ల వేతన బకాయిలను విడుదల చేశామని వెల్లడించారు. పంచాయతీరాజ్ శాఖ తరహాలోనే ప్రతి విభాగంలో ఉద్యోగ సమస్యలను ఆన్లైన్ లో పరిష్కరించే విధానాన్ని అవలంబించాలని ఆదేశించారు.




## నాలుగో స్థంభం నవ్వులపాలవుతోందా... చేస్తున్నారా..?

మొదటిపేజీ తరువాయి

కానీ ఓ పత్రికా సంపాదకుడిగా మనసులో ఉంచుకుని ఉండాలే తప్ప సమాజ శ్రేయస్సును అకాక్షించి ప్రజలకు ప్రబుత్వానికి వారధిగా ఉంటానని చెప్పి ఏ రాజకీయ పార్టీకి కొమ్ము ఖాయమని ఏ మతాన్ని ,ఏ కులాన్ని అగౌరపరిచేలా వ్యవహారించని ఒక సిద్ధాంతపరమైన విధానం లో ఉంటున్నామని చెప్పుకుంటూ నేడు మనము అనుసరిస్తున్న విధానం సరియైన దా కాదా అన్నది ఆత్మ విమర్శ చేసుకోవాలి. ప్రజాస్వామ్య వ్యవస్థలో అనేక రకాల చర్యలు తీసుకుంటూ తమ రాజకీయ ప్రయోజనాల కోసం వ్యక్తిగత స్వలాభం కోసం కేసులు అవి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై కావచ్చు నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై కావచ్చు అవన్నీ కూడా ఎందుకన్నది సామాన్య ప్రజలకు అవగతం అయినవే.

అయినా ఆ కేసులు న్యాయస్థానం లో ఉన్నా అవి ఏమాత్రం రుజువు అవుతాయో అన్నది అందరికి తెలిసిందే.కానీ ప్రభుత్వ విధానపర మైన అంశాలపై ప్రజల కోసం పోరాటం చేయ కుండా పార్టీల ప్రయోజనాల కోసమే ఇలా చేస్తే ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్తంభం కొంతమంది వల్ల నవ్వుల పాలవుతుంటే మిగిలిన సంపాదక వర్గం సచ్చిపోయి బ్రతకాల్సి వస్తుందా అన్న ప్రశ్న ఉత్పన్నం అవుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో నాలుగోస్తంభాన్ని నేటి సమాజం అంతగా ఆదరించలేక పోతున్నదనేది జగమెరిగిన సత్యం.

ఇప్పటికయిన ప్రజాస్వామ్య పరిరక్షణ లో ప్రధాన భూమిక పోషించాల్సిన మీడియా మేథో మథనం చేసి మార్పు దిశగా పయనించాలని మేధావులు సూచిస్తున్నారు.

## ఛత్తీస్ గఢ్-తెలంగాణ సరిహద్దులో భారీ ఎన్ కౌంటర్... 11 మంది నక్సల్స్ మృతి

ఛత్తీస్‌గఢ్:ఛత్తీస్ గఢ్ లో మరో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. ఈ ఎదురుకాల్పుల ఘటనలో 11 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఛత్తీస్ గఢ్-తెలంగాణ సరిహద్దు అటవీప్రాంతం కాల్పుల మోతతో దద్దరిల్లింది. బీజాపూర్ జిల్లా బారేడుబాక అటవీ ప్రాంతం వద్ద భద్రతా దళాలకు, నక్సల్స్ కు మధ్య కాల్పులు జరిగాయి. యాంటీ నక్సల్ ఆపరేషన్ చేపడుతున్న సంయుక్త భద్రతా దళాలకు మావోయిస్టులు తారసపడ్డారు. ఈ ఉదయం 9 గంటల నుంచి కాల్పులు జరుగుతున్నాయి. ఘటన స్థలం నుంచి పోలీసులు పలు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు.

## లైడిటెక్టర్ పరీక్షకు నేను సిద్ధం - నువ్వు సిద్ధమా?

### – రేవంత్‌రెడ్డికి కేటీఆర్ సవాల్



ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో బీఆర్ఎస్ కార్యనిర్వహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ ఈడీ విచారణ ముగిసింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఇచ్చిన నోటీసుల్లో పేర్కొన్నట్టు ఉదయం పదిన్నరకు ఆయన ఈడీ కార్యాలయానికి చేరుకున్నారు. దాదాపు 7 గంటల పాటు అధికారులు ఆయణ్ని ప్రశ్నించారు. హెచ్‌ఎండీఏ ఖాతా నుంచి విదేశీ సంస్థకు నిధుల బదిలీపై అధికారులు ఆరా తీసినట్టు తెలుస్తోంది.ఈ-రేస్ నిర్వహణ కోసం యూకేలోని ఫార్ములా-ఈ ఆర్గనైజేషన్స్‌కు నగదు బదిలీ చేయడంలో ఫెమా, ప్రివెన్షన్ ఆఫ్ మనీలాండరింగ్ యాక్ట్ ఉల్లంఘన జరిగిందన్న కోణంలో కేటీఆర్ నుంచి అధికారులు వివరాలు సేకరించినట్లు సమాచారం. విదేశీ సంస్థకు రూ.45.7 కోట్ల బదిలీ వ్యవహారంపై ప్రధానంగా ఆయణ్ని ప్రశ్నించినట్టు తెలుస్తోంది. ఈ కేసులో ఇప్పటికే అర్వింద్‌కుమార్, బీఎల్ఎన్ రెడ్డి ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా ఈడీ అధికారులు విచారించారు. ఫార్ములా-ఈరేస్‌లో నిబంధనల ఉల్లంఘనపై ఏసీబీ దర్యాప్తు చేస్తుండగా ఇందులో ఆర్బీఐ అనుమతి లేకుండా విదేశీ సంస్థకు నిధుల చెల్లింపుపై ఈడీ మరో కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే.ఈడీ కార్యాలయం నుంచి బయటకు వచ్చిన కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఏ తప్పు చేయకున్నా చట్టాలను గౌరవించే పౌరుడిగా విచారణకు వచ్చినట్లు తెలిపారు. ఒక్క రూపాయి అవినీతి చేయకున్నా విచారణకు హాజరయ్యానని పేర్కొన్నారు. ఏసీబీ మాదిరిగానే ఈడీ కూడా అవే ప్రశ్నలు అడిగారని వివరించారు. అడిగిన ప్రశ్నలనే తిప్పితిప్పి అడిగారని, విచారణకు ఎన్నిసార్లు పిలిచినా వస్తానని వారికి చెప్పానని కేటీఆర్ వివరించారు.'రేవంత్‌పై ఏసీబీ, ఈడీ కేసులున్నాయని నాపైనా పెట్టించారు. రేవంత్‌రెడ్డికి సవాల్ విసురుతున్నా. జడ్జి ముందు లైవ్‌లో విచారణకు సిద్ధం. జనం చూస్తుండగా టీవీ లైవ్‌లో విచారణకు సిద్ధం. లైడిటెక్టర్ పరీక్షకు నేను సిద్ధం రేవంత్‌రెడ్డి సిద్ధమా?. కోర్టులు, జడ్జిలపై నమ్మకం ఉంది న్యాయమే గెలుస్తుంది. తప్పు చేయలేదు తప్పు చేయబోను. తప్పు రుజువు చేస్తే ఏ శిక్షకైనా సిద్ధమని చెప్పా' అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

ఈడీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత : మరోవైపు కేటీఆర్ విచారణ నేపథ్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యాలయానికి పెద్దసంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులు చేరుకున్నారు. వారిని పోలీసులు అడ్డుకోవడంతో తోపులాట చోటుచేసుకుంది. సుమారు 200 మంది పోలీసులు అక్కడ మోహరించారు. బాష్పవాయువు, వాటర్‌కెనాన్ల వాహనాలను పోలీసులు తెప్పించారు. ఈ క్రమంలోనే పలువురు బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేసి అక్కడి నుంచి తరలించారు.

## విజన్ డాక్యుమెంట్ 2047 ద్వారా రాష్ట్ర ప్రగతికి ప్రణాళికలు

మొదటిపేజీ తరువాయి

ఆదాయం పెరిగితే పథకాల ద్వారా పేదరికం నిర్మూలించవచ్చని తెలిపారు. రెండో తరం సంస్కరణలను తాను మొదలుపెట్టినట్లు వివరించారు. మౌలిక సౌకర్యాల కల్పనలో సంస్కరణలు తీసుకువచ్చానని గుర్తుచేశారు. పవర్ సెక్టార్‌లో సంస్కరణల ద్వారా రాష్ట్రానికి వెలుగులు తెచ్చామని సీఎం వెల్లడించారు.'ఓపెన్ స్కై పాలసీ ద్వారా దుబాయ్-హైదరాబాద్ విమాన సర్వీసు ప్రవేశపెట్టాం. హైదరాబాద్‌లో తొలి గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయానికి శ్రీకారం చుట్టాం. హైదరాబాద్‌లో 163 కి.మీ మేర ఔటర్ రింగ్‌రోడ్డు నిర్మాణం చేపట్టాం. స్వర్ణాంధ్రప్రదేశ్, విజన్ 2047 లక్ష్యంగా పనిచేస్తున్నాం. భారత్‌లో అన్ని సంస్కృతుల కంటే మనది చాలా గొప్పది. కుటుంబ వ్యవస్థ వల్ల భద్రత చాలా బాగుంటుంది. ఆధార్ ద్వారా ప్రతి వ్యక్తికి గుర్తింపు లభించింది' అని చంద్రబాబు పేర్కొన్నారు.రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉండేందుకు ప్రత్యేక విజన్‌ను తీసుకొస్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు వెల్లడించారు. పీ4 విధానం గేమ్ ఛేంజర్ కానున్నదని పేర్కొన్నారు. విజయవాడలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. సమాజంలో ఆర్థిక అసమానతలను తొలగించడమే తమ లక్ష్యమని అన్నారు. వెల్త్, హెల్త్, హ్యాపీ ఫ్యామిలీ (పీ3) విధానంతో ముందుకెళ్తున్నామని తెలిపారు. సంపద సృష్టించాలంటే అభివృద్ధి జరగాలి. అభివృద్ధి వల్ల సంపద వస్తుంది. సంపద వల్ల ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని పదేపదే చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ఆదాయం పెరిగితే పేదవారిని పైకి తీసుకురావచ్చని వివరించారు. ఆదాయం పెరిగితే పథకాల ద్వారా పేదరికం నిర్మూలించవచ్చని ఆయన అన్నారు.

**ఏపికి పోలవరం జీవనాడి** ..ఏపీకి పోలవరం జీవనాడి అని.. కానీ వైసీపీ హయాంలో పోలవరాన్ని గోదావరిలో కలిపేశారని మండిపడ్డారు చంద్రబాబు. గత పాలకులు రాష్ట్రంలో ఎవరికీ స్వేచ్ఛ లేకుండా చేశారన్నారు. రాష్ట్రంలో వైసీపీ హయాంలో వ్యవస్థలను భ్రష్టు పట్టించారని విమర్శించారు. రాష్ట్రానికి రావాలంటే భయపడ్డారన్నారు. పారిశ్రామిక వేత్తలను కూడా భయపెట్టారని తెలిపారు. సంపద సృష్టించి, ఆదాయాన్ని పెంచుతామని.. ఆదాయం పెరిగితే పేదవాళ్ళకు సంక్షేమ పథకాలను అమలు చేసి పెద్దవాళ్ళను పైకి తీసుకురావచ్చని చెప్పుకొచ్చారు. అప్పట్లో ఆర్థిక సంస్కరణలు ఫలితాలను ఇచ్చాయన్నారు. తాను వాటిని మనసా వాచా . విద్యుత్ సంస్కరణలు తీసుకువచ్చి వెలుగులు పెంచానని.. కానీ తాను అధికారాన్ని కోల్పోయానని తెలిపారు. ఐటీని తీసుకువచ్చానని, ఈరోజు ఐటీ అనేక కుటుంబాల్లో జీవనోపాధి కలిపించిందన్నారు.హైదరాబాద్.. ఇండియాలో నెంబర్ 1 అయ్యి తెలంగాణకు బ్యాక్ బోన్‌గా మారిందని.. తెలంగాణకు హైదరాబాద్ ద్వారా అత్యధిక తలసరి ఆదాయం వస్తుందన్నారు. ఐటీ తిండి పెడుతుందా అని చాలా మంది ఎగతాళి చేశారని.. ఐటీ ఇప్పుడు ఎక్కడికో తీసుకెళ్తోందన్నారు. సంపద పెంచితే ఆదాయం పెరిగి సంక్షేమ పథకాల అమలుకు అవాకాశం ఉంటుందని.. ఇదే తాను నమ్మిన సిద్ధాంతమన్నారు. ఆర్థిక తాను మొదలుపెట్టినట్లు తెలిపారు. పవర్ సెక్టార్ రిఫార్మ్స్, విమానాశ్రయాలకు ఓపెన్ స్కై పాలసీ, గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టులు, రోడ్లకు శ్రీకారం చుట్టామన్నారు. నెల్లూరు నుంచి చెన్నైకి తరువాత గోల్డెన్ క్వార్డలైటర్‌లు వచ్చాయని... సంపద వచ్చింది ఆదాయం పెరిగిందని తెలిపారు.

**జీఎస్‌డీపీ ముఖ్యం..** ''నేను పెన్షన్ పెంచాను.. దీని వలన వారిని చూసేందుకు పిల్లలు ముందుకు వస్తున్నారు. మనుషులను మనుషులుగా ట్రీట్ చేస్తున్నారు. కుటుంబ సభ్యులను అందరినీ కనెక్ట్ చేస్తున్నాను. ఇల్లు అన్నింటికీ జియో ట్యాగింగ్ చేయిస్తున్నాను. ఎందుకంటే ఇవన్నీ కూడా ప్రభుత్వ కార్యక్రమాల అమలు కోసమే. పీ – 4 అనేది ఒక గేమ్ చేంజర్‌గా మారుతుంది. సమాజంలో ఆర్థికంగా స్థిరపడిన వారు అట్టడుగు స్థాయి ఉన్నవారిని పైకి తీసుకురావాల్సి ఉంటుంది. ఇందుకోసం జీఎస్‌డీపీ ముఖ్యం. నేను అనుకున్న లక్ష్యానికి భవిష్యత్తులో రీచ్ అవుతాము. మేము తయారు చేసిన విజన్ డాక్యుమెంట్‌పై 16 లక్షల మంది తమ అభిప్రాయాలను ఇచ్చారు. చివరకు కేంద్రం వికసిత భారత్‌కు కూడా అన్ని అభిప్రాయాలు రాలేదు'' అని ముఖ్యమంత్రి అన్నారు.ఫ్యామిలీ మెంబర్స్ అందరికి కనెక్ట్ చేసి ఇంటిని జియో ట్యాగింగ్ చేస్తున్నామన్నారు. విపత్తు వస్తే ప్రతి ఇంటికి సాయం అందించగలుగుతామన్నారు. వెల్త్, హెల్త్, హ్యాపీ ఫ్యామిలీ సాధనే లక్ష్యమన్నారు. పీ4 భవిష్యత్తులో ఒక గేమ్ చేంజర్ అవుతుందని.. గతంలో పీ 3 సంపద సృష్టించిందన్నారు. ఇండియా 1 నుంచి 2 శాతం గ్రోత్ చేయడం వల్ల దాన్ని హిందూ గ్రోత్ రేట్ అని ఎగతాళి చేశారన్నారు. ప్రజల్ని భాగస్వాములను చేయాలనేది తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ ఏడు నెలలు ఏం చేశామో దక్షిణాది రాష్ట్రాలతో కంపేర్ చేసి చెపుతామన్నారు.''టీడీపీ పాలనలో 13.5 శాతం గ్రోత్ ఉంది.. ఇకపై ఈ గ్రోత్ రేట్ 15 శాతం పెంచాలని చూస్తున్నాం. 2047 నాటికి ఈ వృద్ధి సాధిస్తే 58 లక్షల14 వేలు 916 కోట్ల తలసరి ఆధాయం సాధిస్తాం. ఏపీ నుంచి అమెరికా వెళ్లిన వారు అక్కడి వారి కన్నా ఎక్కువ సంపాదిస్తున్నారు. ఆ ఎన్విరాన్మెంట్ ఇక్కడ కూడా కల్పిస్తే మన ఆదాయం కూడా భారీగా పెరుగుతుంది. వృద్ధిరేటును డబుల్ చేస్తే నాలుగున్నర రెట్లు ఆదాయం పెరిగిపోతుంది. గత ఏడాది కంటే ఈ ఏడు 4.03 శాతం వృద్ధి రేటు పెరిగింది. 1 శాతం ఆదాయం పెరిగితే ఏటికేడు ఆధాయంలో పెరుగుదల వస్తుంది. ఈ ఏడాది గ్రోత్ రేటు 12. 94శాతం పెరిగింది. రాష్ట్ర సొంత ఆదాయం, అటు ఎఫ్ఆర్‌బీఎం కూడా ఇలా వెళితే భారిగా పెరుగుతుంది. ఈ వృద్ధి రేటు సాధించకపోతే అప్పు చేయాలి అప్పుడు డెట్ ట్రాప్‌లోకి వెళ్లిపోతాం. ఆదాయం పెరిగితేనే ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయి. గత ఏడాది వృద్ధి రేటు 8.20 ఉంటే ఇప్పుడు 12.94 శాతంకు చేరింది. ఆల్ ఇండియా గ్రోత్ కంటే 3.24 శాతం అధనంగా గ్రో అయ్యాయి. 2019-24 కాలంలో పర్ క్యాపిటా ఇన్ కం కూడా పడిపోయింది. టీడీపీ అధికారంలో ఉన్న ప్రతిసారి వ్యవసాయం రైతుకు అండగా ఉన్నాం'' అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.'వ్యవసాయం, పరిశ్రమలు, సేవా రంగాలను పరిగణలోకి తీసుకోవాలి. ఏపీ జీఎస్‌డీపీ ఫస్ట్ అడ్వాన్స్ ఎస్టిమేట్స్ ఆధారంగా సోషియో ఎకనమిక్ సర్వే. సోషియో ఎకనమిక్ సర్వే ప్రకారం వచ్చే ఏడాది బడ్జెట్ తయారీ. టీడీపీ అధికారంలో ఉంటే వ్యవసాయం, రైతులకు పండగ. వ్యవసాయ రంగంలో 15.8 శాతం వృద్ధి సాధించాం. పరిశ్రమల రంగంలో 6.7, సేవల రంగంలో 11.7 శాతం వృద్ధి. పర్యాటక రంగంలో 20 శాతం వృద్ధి సాధించే అవకాశం. లక్ష్య సాధనకు పరిపాలన రంగం మొత్తానికి తర్ఫీదు ఇస్తాం' అని చంద్రబాబు తెలిపారు.2026 నాటికి ఏపీ జనాభా 5.38 కోట్లు అని 2047 నాటికి 5.41 కోట్లకు చేరవచ్చని అంచనా వేస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు. 2031 నుంచి ఏపీలో జనాభా పెరుగుదల రేటు తగ్గే అవకాశం ఉందన్నారు. భవిష్యత్‌ను ఊహించి అభివృద్ధి ప్రణాళికలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అమరావతి, పోలవరం నిర్మాణ పనులు వేగవంతం చేశామని, పోలవరం నుంచి బనకచర్లకు నీళ్లు తీసుకెళ్తే రాష్ట్రం సస్యశ్యామలం అవుతందని వెల్లడించారు. నీరు, జనాభాను సమతుల్యం చేస్తే అద్భుతాలు సృష్టించవచ్చని ముఖ్యమంత్రి వివరించారు.

# ప్రతి మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్



**దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దాలనే లక్ష్యం**
**నెల కొక థీమ్ తో 12 మాసాలకు 12 థీమ్లతో కార్యక్రమ నిర్వహణకు చర్యలు**
**18 న కడప జిల్లా మైదుకూరులో కార్యక్రమాన్ని ప్రారంభించనున్న ముఖ్యమంత్రి**
**ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్**
**క్యాంపైన్ మోడ్ లో నిర్వహించాలని సూచించిన పురపాల శాఖ మంత్రి పి.నారాయణ**

**ప్రజాభూమిఅమరావతి**

: దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో నెలలో ఒక శనివారం "స్వచ్ఛత" కోసం అంకితం కావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ఇకపై ప్రతి మూడో శనివారం "స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివాస్" కార్యక్రమాన్ని భారీ స్థాయిలో నిర్వహించేందుకు చర్యలు చేపట్టడమైందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తెలిపారు. ఈ నెల 18 వ తేదీన కడప జిల్లా మైదుకూరులో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్న ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించేందుకు రాష్ట్ర స్థాయి నుండి గ్రామ స్థాయి అధికారుల వరకూ ప్రతి ఒక్కరూ అంకిత భావంతో భాగస్వామ్యులు కావాలని ఆయన పిలుపునిచ్చారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు తగిన సూచనలు, ఆదేశాలను జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమ నిర్వహణకు సంబందించిన మార్గదర్శకాలను ఇప్పటికే అన్ని జిల్లాల కలెక్టర్లకు కమ్యునికేట్ చేయడం జరిగిందని, ఆ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ కార్యక్రమాన్ని క్షేత్ర స్థాయిలో విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్లు తగిన శ్రద్ద చూపాలన్నారు. సత్ ఫలితాలను ఆశిస్తూ ఈ నెల నుండి వచ్చే 12 నెలల పాటు నెల కొక థీమ్ తో 12 మాసాలకు 12 థీమ్ లతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. జనవరి మాసంలో న్యూ ఇయర్ - క్లీన్ స్టార్ థీమ్ తోను, ఫిబ్రవరి మాసంలో సోర్సు-రిసోర్సు థీమ్ తోను, మార్చిలో అవాయిడ్ సింగిల్ యూజ్ ప్లాస్టిక్స్ %-% ప్రమోట్ రీయూజబుల్స్ థీమ్ తోను , ఏప్రిల్ లో ఇ-చెక్ థీమ్ తోను, మే లో నీరు-మీరు థీమ్ తోను, జూన్ లో బీట్ ది హీట్ థీమ్ తోను, జులై లో ఎండింగ్ ప్లాస్టిక్ పొల్యూషన్ థీమ్ తోను, ఆగస్టు లో మాన్ సూన్ హైజనిక్ థీమ్ తోను, సెప్టెంబరు లో గ్రీన్ ఏ.పి. థీమ్ తోను, అక్టోబరులో క్లీన్ ఎయిర్ థీమ్ తోను, నవంబరులో పెర్సనల్ కమ్యునిటీ హైజిన్ థీమ్ తోను మరియు డిశంబరు మాసంలో ఆపర్చునిటీస్ ఇన్ ఇన్విరాన్మెంట్ థీమ్ తోను ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పర్యావరణ పరిరక్షణ అంశంలో కమ్యునిటీ ఎంగేజ్ మెంట్ ను ప్రోత్సహించడం, పరిశుభ్రమైన వాతావరణం ద్వారా ప్రజారోగ్య పరిరక్షణ, పర్యావరణంపై కాలుష్య ప్రభావాన్ని తగ్గించడం, పర్యాటకులు, యాత్రికులు మరియు పెట్టుబడిదారులను మరింత ఆహ్వానించే విధంగా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడం, ఆర్థిక ప్రయోజనాలను మెరుగుపర్చడం మరియు పిల్లలు, భవిష్యత్ తరాల వారికి పర్యావరణ పరిశుభ్రతపై అవగాహన కల్పించడం అనే లక్ష్యాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిదులను, అన్ని వర్గాల ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామ్యులను చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమ నిర్వహణలో పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ది శాఖ మరియు పురపాలక, పట్టణాభివృద్ది శాఖ కీలక భూమిక పోషించాల్సి ఉందని, అందుకు తగ్గట్టుగా ఆయా శాఖల అధికారులు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించే అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో వర్చువల్ గా పాల్గొన్న రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ది శాఖ మంత్రి పొంగూరు నారాయణ మట్లాడసుతూ ఈ కార్యక్రమాన్ని క్యాంపైన్ మోడ్ లో నిర్వహించాలని, ఈ కార్యక్రమంపై ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని, రాష్ట్రంలోని ప్రతి నియోజక వర్గంలో పెద్ద ఎత్తున ప్రజల భాగస్వామ్యంతో మానవ హారాన్ని నిర్వహించాలని కోరారు. అందుకు తగ్గట్టుగా అన్ని జిల్లాల కలెక్టర్లకు తగు ఆదేశాలు జారీ చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర పంచాయితీ రాజ్ %d% గ్రామీణాభివృద్ది శాఖ ప్రిన్సిఫల్ సెక్రటరీ శశిభూషన్, ముఖ్యమంత్రి కార్యదర్శి ప్రద్యుమ్న, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ బి.అనిల్అ కుమార్ రెడ్డి, రాష్ట్ర పురపాల పట్టణాభివృది శాఖ కార్యదర్శి కన్నబాబు, పంచాయితీ రాజ్ శాఖ కార్యదర్శి కృష్ణచైతన్య తదితరులు మాట్లాడుతూ ఈ కార్యక్రమ నిర్వహణకు జిల్లా కలెక్టర్లు, అధికారులు నిర్వహించాల్సిన విధి విదానాలను వివరించారు.

# ప్రజల భాగస్వామ్యంతో ప్రమాదాలను నివారిద్దాం..

**సమిష్టి కృషితో ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం...**
**రహదారి భద్రతా మాసోత్సవాలలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి**
**జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, నగర పోలీస్ కమీషనర్ పి. రాజశేఖర్ బాబు.**

**ప్రజాభూమిఅమరావతి**



ప్రమాదాల నివారణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని సమిష్టి కృషితో ప్రజలలో అవగాహన కల్పించి ప్రమాదరహిత జిల్లాగా తీర్చిదిద్దుదామని రహదారి భద్రతా మాసోత్సవాలలో ప్రజలను పెద్దఎత్తున భాగస్వాములను చేసేందుకు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, నగర పోలీస్ కమీషనర్ పి. రాజశేఖర్ బాబులు తెలిపారు.రవాణాశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేది నుండి నెల రోజుల పాటు జిల్లాలో నిర్వహించనున్న రహదారి భద్రత మాసోత్సవాల ప్రచార సామాగ్రి అయిన పోస్టర్లు, కరపత్రాలు, బుక్ లెట్స్ బ్యానెర్లను గురువారం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, నగర పోలీస్ కమీషనర్ పి. రాజశేఖర్ బాబు, డీటీసీ ఎ. మోహన్ లు విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ మాట్లాడుతూ రహదారి ప్రమాదాల పట్ల ప్రజలలో పూర్తి అవగాహన కల్పించేందుకు ప్రతి ఏడాది కేంద్రప్రభుత్వ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా రహదారి భద్రత మాసోత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా ఈ నెల 16వ తేది నుండి ఫిబ్రవరి 15వ తేది వరకు నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా మాసోత్సవాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ప్రమాదాలు నివారించేందుకు ఎప్పటికప్పుడు రోడ్డు భద్రత సమావేశాలు నిర్వహించి ప్రమాదాలకు గల కారణాలను సమీక్షించి తక్షణ చర్యలు తీసుకోవడం ద్వారా కొంతమేరకు ప్రమాదాలను నివారించగలిగామన్నారు. ఇంటిగ్రేటెడ్ రోడ్ యాక్సిడెంట్ డేటాబేస్ (ఐఏఆర్డీ) యాప్ ద్వారా రవాణా, పోలీస్, వైద్య ఆరోగ్య శాఖలు, ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు తదితర భాగస్వామ్య పక్షాలు ఎప్పటికప్పుడు సమాచారాన్ని సరైన విధంగా నమోదు చేయడం ద్వారా ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రమాద బాధితులను కాపాడేందుకు కృషిచేసిన వారికి గుడ్ సమారిటన్ ప్రోత్సాహకాలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రహదారి భద్రతపై ప్రజలను చైతన్యం చేయడంలో యువత, ఎన్జీవోలు తదితరులు వినూత్న జాగృతి కార్యక్రమాలు నిర్వహించేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. ప్రమాదాల నివారణకు ప్రజలలో పూర్తి అవగాహన కల్పించేలా మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.నగర పోలీస్ కమీషనర్ పి. రాజశేఖర్ బాబు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ నిబంధలను పాటించని వారిపై చట్టరీత్య చర్యలు తీసుకుంటున్నామన్నారు, సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించకుండా వాహనం నడిపే వారిపై కేసులను నమోదు చేస్తున్నామన్నారు. రోడ్డు ప్రమాదలలో కీలకమైన మద్యం సేవించి వాహనాలు నడపడం డ్రైవింగ్ సమయంలో ఫోన్ మాట్లాడటం పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం ర్యాష్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ లకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఆన్లైన్ ద్వారా కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పరంగా అనేక చర్యలు చేపట్టినప్పటికి ప్రమాదాల నివారణలో ప్రజలకు అవగాహన కల్పించి వారిని భాగస్వాములను చేసినప్పుడే సత్ఫలితాలు వస్తాయన్నారు. నెల రోజుల పాటు రహదారి భద్రతా మాసోత్సవాలలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయడంలో భాగస్వాములు కావాలని రాజశేఖర్ బాబు పిలిపు నిచ్చారు. జిల్లా రవాణా శాఖ అధికారి ఎ. మోహన్ మాట్లాడుతూ 16వ తేది నుండి ఫిబ్రవరి 15వ తేది వరకు రహదారి భద్రతా మాసోత్సవాలు నిర్వహిస్తున్నామని రోడ్డుభద్రతాపై అవగాహన కల్పించేందుకు ర్యాలీలు, అవగాహన సదస్సులు, వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా యంత్రాంగం సహకారంతో పోలీస్, వైద్య ఆరోగ్య , ట్రాన్స్ పోర్ట్, ఆర్ అండ్ బీ, జాతీయ రహదారులు, తదితరశాఖల సమన్వయంతో స్వచ్ఛంధ సంస్థలు ప్రజలను భాగస్వాములను చేసి భద్రతా మాసోత్సవాలను విజయవంతం చేయడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ప్రచారసామగ్రి విడుదల కార్యక్రమంలో రవాణాశాఖ అధికారులు ఆర్. ప్రవీణ్, కె. వెంకటేశ్వరరావు, కె. శివరాం గౌడ్, ఉదయ్ శివప్రసాద్, డీవీ. రమణ, ఎన్ఎఎస్ వర్మ, కేడీవి రవికుమార్, బి. శ్రావణి, సత్యన్నారాయణ, రవాణా ఉద్యోగుల సంఘం జోనల్ అధ్యక్షుడు ఎం. రాజుబాబు, డిప్యూటీ డియంహెచ్ ఓ జె. ఇందుమతి తదితరులు పాల్గొన్నారు.

# 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి

**ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్**

**ప్రజాభూమి,విజయవాడ**



ఈ నెల 26 న విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరగనున్న 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు పటిష్టమైన విస్తృత ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అధికారులను ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ సన్నాహక ఏర్పాట్లను గురువారం రాష్ట్ర సచివాలయం నుండి వర్చువల్ గా సంబంధిత అధికారులతో ఆయన సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 26వ తేదీ ఉదయం 9.గం.లకు మున్సిపల్ స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ ముఖ్య అతిధిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించ నున్న నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, ఇతర న్యాయమూర్తులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొననున్న దృష్ట్యా పటిష్టమైన బందో బస్తుతో పాటు విస్తృతమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈవేడుకలకు హాజరయ్యే ప్రముఖులతో పాటు ప్రతి ఒక్కరికీ తగిన సీటింగ్ ఏర్పాట్లు, అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సిఎస్ ఆదేశించారు. ఈవేడుకల ప్రాంగణంలో తగిన త్రాగునీటి వసతి, పారిశుద్ధ్య నిర్వహణ, తాత్కాలిక మరుగు దొడ్లు, బారీ కేడింగ్, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల నేపథ్యంలో రాజ్ భవన్, హైకోర్టు, అసెంబ్లీ, రాష్ట్ర సచివాలయం,సియం క్యాంపు కార్యాలయం సహా ఇతర ముఖ్య భవనాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని సిఎస్ అధికారులను ఆదేశించారు. ఈసారి గణతంత్ర దినోత్సవం ఆదివారం వచ్చినందున ఈ వేడుకలకు పాఠశాల పిల్లలను తరలించే అంశంపై విద్యాశాఖ అధికారులు, విజయవాడ జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. వివిధ శాఖల వారీగా చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులతో చర్చించి తగు సూచనలు, తేశాలు జారీ చేశారు.అంతకు ముందు పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సురేష్ కుమార్ వివిధ శాఖల వారీగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై వివరించారు. వాటిలో ముఖ్యంగా పోలీస్ శాఖ తరపున స్టేడియం లోపల వెలుపల తీసుకోవాల్సిన బందోబస్తు ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ వంటి ఏర్పాట్లపై సూచనలు జారీ చేశారు. సమాచార పౌర సంబంధాల శాఖ ద్వారా ముఖ్య అతిధి వారి గణతంత్ర దినోత్సవ సందేశం తయారీ మరియు ప్రచురణతో పాటు సరిపడిన ప్రతులు సిద్ధం చేసి అందరికీ పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే పటిష్టమైన పబ్లిక్ అడ్రస్ సిష్టం, మీడియా లైవ్ కవరేజికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు వీలుగా కనీసం 14 శాఖలకు సంబంధించిన శకటాల ప్రదర్శనకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వేడుకల అనంతరం ఆయా శకటాలను విజయవాడ నగర ప్రధాన రహదారిపై ప్రదర్శనగా వెళ్ళేందుకు వీలుగా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకోవాలని విజయవాడ నగర పోలీస్ కమీషనర్కు ఆయన సూచించారు. అదే విధంగా ప్రధాన వేదిక అలంకరణ ఇతర ఏర్పాట్లు సహా స్టేడియంలో ఇతర వసతులపై తగిన చర్యలు తీసుకోవాలని ఎన్టిఆర్ జిల్లా కలక్టర్, మున్సిపల్ కమీషనర్ లను ఆదేశించారు. వివిధ శాఖలవారీగా చేయాల్సిన ఏర్పాట్లపై సకాలంలో తగు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎస్. సురేష్ కుమార్, విజయవాడ 8 ఏఐఆర్ ఎన్.సి.సి. వింగ్ కమాండర్ ఎ.ఎస్.రాథీ, ప్రోటోకాల్ డైరెక్టర్ మోహన్ రావు, అడిషనల్ సెక్రెటరీ (జనరల్) కాళీ కుమార్, ఐఅండ్ పిఆర్ అదనపు సంచాలకులు ఎల్ స్వర్ణలత తదితర అధికారులు ప్రత్యేక్షంగా పాల్గొనగా, డిజిపి కార్యాలయపు ఐజిలు శ్రీకాంత్, రాజకుమారి, ఎన్టిఆర్ జిల్లా కలక్టర్, విజయవాడ పోలీస్ కమీషనర్ తదితరులు వర్చువల్ గా పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు ప్రణాళితో ఏర్పాట్లు...

**జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, నగర పోలీస్ కమీషనర్ పి.రాజశేఖర్ బాబు.**

**ప్రజాభూమి,విజయవాడ**



గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ప్రణాళికతో ఏర్పాట్లు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, నగర పోలీస్ కమీషనర్ పి.రాజశేఖర్ బాబు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్కు వివరించారు.76వ గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ జిల్లా కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నత అధికారులతో గురువారం వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, నగర పోలీస్ కమీషనర్ పి.రాజశేఖర్ బాబు వీడియోకాన్ఫరెన్స్లో పాల్గొన్ని గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్ల గురించి వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మట్లాడుతూ ఈనెల 26వ తేదిన విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నందు నిర్వహించే రాష్ట్ర స్థాయి గణతంత్ర దినోత్సవ వేడుకలకు ప్రణాళికతో ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. రిపబ్లిక్ డే పరేడ్ ఛీఫ్ కోఆర్డినేటర్ సంబంధిత విభాగాల సంస్థల సమన్వయంతో ఏర్పాట్లు చేపడుతున్నామన్నారు. గౌరవనీయులు రాష్ట్ర గవర్నర్, రాష్ట్ర ముఖ్యమంత్రి, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి తదితర ప్రముఖులు పాల్గొంటారని ఇందుకు మినిట్ టు మినిట్ను అనుసరించి తగు ఏర్పాట్లు చేస్తున్నాట్లు వివరించారు. వివిఐపిల రాకపోకలను సంబంధిత వ్యక్తిగత కార్యదర్శులతో సమన్వయం చేసుకుని ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రధాన వేదికను ప్రోటోకాల్ నిబంధనలకు అనుగుణంగా రూపొందించి, స్టేడియం నందు పోర్ట్ వాల్ డిజైన్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. నగర పోలీస్ కమీషనర్ పి. రాజశేఖర్ బాబు మట్లాడుతూ వేడుకలలో పాల్గొనేందుకు విచ్చేసే విఐపి వాహనాలకు ప్రత్యేక ప్రాక్సిమేట్ పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇందిరాగాంధీ స్టేడియంలో వేడుకల రిహార్సల్స్ నిర్వహించాలని, ఫుల్ డ్రస్ రిహార్సల్స్తో పరేడ్ను సిద్దం చేస్తామన్నారు. వివిఐపి, విఐపిలు ఇతర ప్రజా ప్రతినిధులకు ప్రత్యేక సీట్లను కేటాయించేలా చర్యలు తీసుకుంటామన్నారు. వేడుకల్లో ఆర్మీ కంటెంజెంట్ రాష్ట్ర పోలీస్ బెటాలియన్స్, ఎన్సిసి స్కౌట్ అండ్ గైడ్స్, పోలీస్ బ్యాండ్ వంటి విభాగాలు కవాతులో పాల్గొంటారన్నారు. ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్కు వివరించారు.

# చంద్రగిరి కొండ చుట్టు ఉత్సవంలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

**-సాదరంగా స్వాగతం పలికిన గ్రామ పెద్దలు**

**ప్రజాభూమి, చంద్రగిరి**




చంద్రగిరి శ్రీ మూలస్థాన ఎల్లమ్మతల్లి సంక్రాంతి ఉత్సవాల్లో ప్రధాన ఘట్టమైన కొండ చుట్టు మహోత్సవం గురువారం రాత్రి అత్యంత వైభవంగా జరిగింది. కొండ చుట్టు ఉత్సవాన్ని తిలకించడానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. చంద్రగిరిలోని శ్రీ మూలస్థాన ఎల్లమ్మ,శ్రీద్రౌపతీ సమేత ధర్మరాజులు, శ్రీమిట్ట మీద గంగమ్మ, శ్రీఅంకాలమ్మ పరమేశ్వరి, శ్రీ ముత్యాలమ్మ, శ్రీ మాతమ్మ, గ్రామ దేవతలు అంతా కలసి ఊరేగింపుగా బయలుదేరే కొండ చుట్టుకు చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి హాజరయ్యారు. చంద్రగిరి పట్టణంలోని ధర్మరాజుల గుడి వద్దకు చేరుకున్న హర్షిత్ రెడ్డికి గ్రామ పెద్దలు సాదర స్వాగతం పలికి స్వామి, అమ్మవార్ల దర్శనంను దగ్గరుండి చేయించారు. అనంతరం ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం ఊరేగింపుకు సిద్ధంగా వున్న దేవతల రూపాలను తిలకించిన హర్షిత్ రెడ్డి ఆయా వాహనాల వద్దనున్న పూజారిలు హారతులు అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

# ప్రకృతి రైతుకు నామినేటెడ్ పదవిలో అవకాశం కల్పించండి

**కొమ్మినేని దామోదర్ నాయుడు..!**

**ప్రజా భూమి, చంద్రగిరి:**



ప్రకృతి రైతుకు టీటీడీ పాలక మండలి లో గాని, రైతు సాధికారిక సంస్థ లో గాని, వ్యవసాయ సలహా మండలి లో గాని నామినేటెడ్ పదవులలో ప్రకృతి రైతుకు ఒకసారి పదవి అవకాశం ఇవ్వాలని ప్రకృతి రైతు కొమ్మినేని దామోదర్ నాయుడు కోరారు. చంద్రగిరిలో ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో కొత్త ఆలోచనలతో వ్యవసాయ లాభసాటి తేవాలని రెండు ఆలోచనలు కనిపెట్టి పెట్టుబడి తగ్గించి అందులో మొదటిగా 50 రకములు అడవి ఆకుల కషాయమును వివిధ పంటలకు పారించి లాభసాటిగా చేసినాను. రెండవ విధానము అడవి జంతువులతో పంటల నష్టాన్ని తగ్గించుటకు రాత్రి సమయము నందు పొల ములో టార్చ్ లైట్ వెలుతురుతో తెలుగు విధానము కనుగొన్నాను. నా ఆలోచన విధానమును రాష్ట్రస్థాయి గల హై స్కూల్ ఆరవ తరగతి పిల్లల నుండి ప్రకృతి వ్యవసాయ విధానముతో పలు కూరగాయలను ఆకుకూరలను పండించుచు వారికి మధ్యాహ్నం భోజనంనకు సరిపడ్డ కూరగాయలు పండించు ఆలోచనతో ఈ విధానము ముందుగా మన చంద్రగిరి మండలం హై స్కూల్ నందు ప్రారంభించి తదుపరి రాష్ట్రస్థాయి పాఠశాలలకు తీసుకెళ్లి పిల్లలు ఆరోగ్యమును మరియు భూమి ఆరోగ్యమును కాపాడు విధానమును రాష్ట్రస్థాయి రైతులకు హైస్కూల్ లకు విధానము తెలుపుటకు నాకు రాష్ట్రస్థాయి అవకాశము కల్పించవలెనని కోరుచున్నాను. ఇందుకు సంబంధించి వినతి పత్రమును రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమర్పించుకున్నట్లు ఆయన తెలిపారు.

# మానవత్వం చాటు కున్న రాష్ట్ర గృహనిర్మాణం,సమాచార పౌరసంబందాల శాఖ మంత్రి కొలుసు.పార్ధ సారధి

**ప్రజాభూమి, ఏలూరు:**



రాష్ట్ర గృహనిర్మాణం,సమాచార పౌర సంబందాల శాఖ మంత్రి కొలుసు.పార్ధ సారధి జాతీయ రహదారి పై జరిగిన ప్రమాదంలో గాయపడిన మహిళను సమీపంలోని ఆసుపత్రికీ పంపించి తన మానవత్వాన్నిచూపించారు.గురువారం ఏలూరు లో జరిగిన జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశం ముగించుకొని విజయవాడ కు తిరిగి వస్తుండగా జాతీయ రహదారి పై కలపరు టోల్ ప్లాజా వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో కోడూరు పాడు కు చెందిన కే.శిరీష తీవ్రంగా గాయపడ్డారు.అదే సమయంలో జాతీయ రహదారి పై వెళుతున్న మంత్రి ప్రమాదాన్ని చూసి తన కాన్వాయిని ఆపి ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు.వెంటనే తన కాన్వాయి లోని మరో



వాహనంలో ప్రమాదానికి గురిఅయిన శిరీషను సమీపంలోని పిన్నమనేని హాస్పటిల్ కు తీసుకొని వెళ్ళి వైద్యం చేయించమని తన సిబ్బందిని ఆదేశించారు.పిన్నమనేని ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి ప్రమాదానికి గురి అయిన మహిళకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.ఈ ప్రమాదంలో శిరీష తల్లి కూడా స్వల్పంగా గాయపడ్డారు.ప్రమాదం పై మంత్రి స్పందించిన తీరుకు జాతీయ రహదారి పై ప్రాయాణిస్తున్న పలువురు మెచ్చుకున్నారు.

# వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి

**అక్రమ మైనింగ్ చేయలేదని ప్రమాణం చేయగలవా**
**టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధి రెడ్డి**

**ప్రజాభూమి, పులివెందుల**



పులివెందుల నియోజకవర్గంలో ముగ్గురాయి దొంగ ఎవరు అని అడిగితే వేల్పుల రాము అని పేరు చెబుతారని, టన్నుల,టన్నుల ముగ్గురాయిని దొంగలించి తమపై అబండాలు మోపడం సిగ్గుచేట ని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథి రెడ్డి అన్నారు. గురువారం ఆయన స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో విలేకరుల సమావేశంలో మాట్లా డుతూ తాను 1991 నుంచి 2004 సంవత్సరం వరకు టిఫిన్ కంపెనీ ఏజెంటుగా పనిచేశానన్నారు ఆ కాలంలో టిఫిన్ కంపెనీకి చెందిన 12 లీజులను రెన్యువల్ చేయించానని ఆయన గుర్తు చేశారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి కాగానే తమను టిఫిన్ కంపెనీ ఏజెంట్గా తొలగించడం జరిగిందన్నారు. వేల్పుల రామలింగారెడ్డి తాను ఏజెంట్ అంటూ అశోకప్ప మైనింగ్ నుంచి తవ్వ కాలు చేపట్టి టిఫిన్ మైనింగ్ లోని ముగ్గురాయిని అక్రమంగా తరలించి కోట్ల సొమ్మును కాజేశాడ న్నారు.రాము తండ్రిని చంపితే డబ్బుల కక్కుర్తి కోసం శవాన్ని ఇంటిలో పెట్టుకొని డబ్బుల కోసం కక్కుర్తి పడింది వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు. అలాగే ఎర్రచందనం స్మగ్లర్ కొల్లం గంగిరెడ్డి తో చేతులు కలిపి ఎర్రచందనం తరలించి కోట్లు సంపాదించడం వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు.డైనమిట్లు పేల్చడం వల్ల వేల్పులలోని కొన్ని ఇండ్లు కదులుతున్నాయని నెపంతో అదే గ్రామం లోని మైనింగ్ యాజమాన్యం నుంచి వారి 50 లక్షల రూపాయలు అక్రమంగా తీసుకుంది వాస్తవం కదా అని ప్రశ్నించారు. దొంగతనం చేసి మరల దొంగ దొంగ అని అరవడం వేల్పుల రాముకే చెల్లుతుందన్నారు.మేము పెద్ద మనుషులమే తమ దగ్గరికి వచ్చే పేద వారి కోసం వారి అవసరాలను తీర్చడం కోసం తాము పెద్దవారమేనని,తమను చంపడానికి వచ్చినప్పుడు తమ ప్రాణ రక్షణ కోసం మాత్రమే తాము దేనికైనా సిద్ధమని అంతే తప్ప ఇతరుల పైకి అన్యాయంగా పోమని, అలాగే అక్రమ మైనింగులు చేపట్టమని తాము విలువలతో కూడిన వ్యక్తులమన్నారు. చిల్లర రాజకీయాలు తమ చేత కాదన్నారు. జగన్ ప్రభుత్వంలో వైజాగ్ లో భూ ధందా చేయలేదా అని ఆయన సూటిగా ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో టిఫన్ కంపెనీకి చెందిన ముగ్గురాయిని రోజు కొంచెం రోజు కొంచెం సుమారు 90 శాతం రాయిని తరలించింది వాస్తవం కాదా అని ఇప్పుడు ఉన్న మిగతా 10% రాయిని రాత్రికి రాత్రి తరలించి ఆ నేపాన్ని మా మీద రుద్దడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తానని, పోలీసుల విచారణలో నిజ నిజాలు తెలుస్తాయన్నారు.

# రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ తొండూరు మండల కన్వీనర్ గా అంకాల్ రెడ్డి

**ప్రజాభూమి, పులివెందుల(తొండూరు)**



రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు యార్రపురెడ్డి సురేంద్ర రెడ్డి ఆదేశాలతో తొండూరు మండల కన్వీనర్ గా అంకిరెడ్డి అంకాల్ రెడ్డి ని గురువారం నియమించారు.ఈ సందర్భంగా అంకిరెడ్డి అంకాల్ రెడ్డి మాట్లాడుతూ నన్ను తొండూరు మండలం కన్వీనర్ గా నియమించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు . నేను ఈ భాధ్యతను గౌరవంగా స్వీకరిస్తూ రెడ్డి కుటుంబ సభ్యులకు నావంతు సహాయ సహకారాలు అంది స్తూ, సొసైటీ నియమ నిబంధనలకు కట్టుబడి రెడ్డి జాతికి రైతులకు సేవ చేస్తా అన్నారు. అంకిరెడ్డి అంకాల్ రెడ్డి తొండూరు మండలం కన్వీనర్ గా నియమించినందుకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీలత రెడ్డి కాలవ జాతీయ కన్వీనర్ వెంగల్ రెడ్డిరాష్ట్ర కోశాధికారి శివ నాగిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఎద్దుల అర్జున్ రెడ్డి రాయలసీమ కన్వీనర్ చప్పిడి జగదీశ్వర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. వాటిలో భాగంగా సభ్యత్వం కొరకు 9704093708 నెంబర్ను సంప్రదించగలరు అని తెలిపారు.

# కోగటం రామసుబ్బమ్మ నేత్రదానం


**ప్రజాభూమి, పులివెందుల**

పులివెందుల మండలం, నల్లపురెడ్డి గ్రామానికి చెందిన కోగటం రామసుబ్బమ్మ (57 సంవత్సరాలు) మరణించడంతో ఆమె మేనల్లుడు చంద్ర మో హన్ రెడ్డి, కూతురు రామతులసి మనవళ్ళు ప్రేమ్ చరణ్ రెడ్డి, ప్రణిత్ కుమార్ రెడ్డి లు నేత్ర దానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు కి సమాచారం ఇవ్వడం తో చేయూత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు డిష్ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతురాలి నివాసం వద్దకు వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరా బాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ బంధువులు లేదా సన్నిహితులు మరణించిన 99666 09364 లేదా 7093204537 లకు సమాచారం ఇచ్చినట్లు అయితే మనిషి మరణానంతరం మట్టిలో కలిసి పోయే నేత్రాలు దానం చేయడం ద్వారా అంధత్వం తో బాధపడుతున్న ఇద్దరు అంధులకు చూపు ఇవ్వడం జరుగుతుంది అని కావున ప్రతి కుటుంబం నేత్రదానం అనే ఈ బృహ త్కార్యాన్ని కుటుంబ సంప్రదాయంగా అలవర చుకుని అందరహిత సమాజం కోసం పాటు పడ వలసిన ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు గ్రామ పెద్దలు, బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.



# అఖిల భారత రజక సంఘం కడప జిల్లా అధ్యక్షుడు గా చైతన్యకుమార్

**ప్రజాభూమి, వేంపల్లె**



కడప జిల్లా వేంపల్లె కు చెందిన కొండూరు చైతన్య కుమార్ ను అఖిల భారత రజక సంఘం జిల్లా అధ్యక్షుడుగా ఎన్నుకున్నారు. వేంపల్లె కు చెందిన చైతన్య కుమార్ సేవలను గుర్తించి ఏబిఆర్ఎస్ జాతీయ కార్యాలయం నుండి జిల్లా అధ్యక్షుడుగా నియమిస్తూ గురువారం అఖిల భారత రజక సంఘం జాతీయ అధ్యక్షుడు మొగ్గ అనిల్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా చైతన్య కుమార్ మాట్లాడుతూ జిల్లాలో రజకులు ఎదురుకుంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తన వంతుగా పోరాటం చేస్తానని చెప్పారు. తనపై ఉంచిన నమ్మకాన్నీ వమ్ము చేయకుండా పదవికి న్యాయం చేస్తానని చెప్పారు. జిల్లా అధ్యక్షుడుగా తనను నియమించిన అఖిల భారత రజక సంఘం జాతీయ అధ్యక్షుడు మొగ్గ అనిల్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. అయా ప్రాంతాల్లో రజకుల సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని చెప్పారు. తనకు పదవి వచ్చేందుకు సహకరించిన రజకులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# గుక్కెడు నీళ్లు లేవు.. రేషన్ కోటా లేదు

**గ్రామ సమస్యలు పరిష్కరించాలని రోడ్డు ఎక్కిన ప్రజలు**

**ప్రజాభూమి పులివెందుల టౌన్**




మా బ్రతుకులు కూలికిపోతే కుండ కాలాలి.. ఎండకు పోతే ఎండాకాలాలి అలా ఉంది మా దుస్థితి అని, అధికారులు తమపై నిర్లక్ష్యం వహిస్తున్నారని కడుపు మండి గ్రామ ప్రజలు రోడ్డు ఎక్కిన పరిస్థితి పులివెందుల మండలం నలపరెడ్డి పల్లెలో చోటుచేసుకుంది. పులివెందుల మండలం నల్లపురెడ్డి పల్లె సుంకులమ్మ పేట గ్రామ ప్రజలు గ్రామంలో నీరు రేషన్ సక్రమంగా పంపిణీ చేయడం లేదని నల్లపురెడ్డి పల్లె లో పులివెందుల – ముదిగుబ్బ రహదారిలో నిరసన వ్యక్తం చేశారు దీంతో కిలోమీటర్ల చొప్పున వాహనాలు నిలబడి పోయేసరికి ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం కలిగింది. సమస్యల పరిష్కారానికి కృషి చేసే అంతవరకు రోడ్డులో నిరసన వ్యక్తులు చేస్తూ ఉంటామని భీష్మించుకుని కూర్చున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ గ్రామంలో ఐదు మాసాల



నుంచి రేషన్ పంపిణీ సక్రమంగా జరగడం లేదని, కొంతమందికి బియ్యం అందిస్తారని కంది బేడలు ఇతర ప్రభుత్వం అందించే రేషన్ సరుకులు పంపిణీ చేయరన్నారు. అలాగే తాగడానికి గుక్కెడు నీళు కూడా లేవని, గతంలో ఒక ఇంటికి వెయ్యి రూపాయలు నీళ్లు వదిలే వారికి ఇస్తూ ఉండే వాళ్ళు ఉన్నారు. పంచాయితీ నీటి బోరులో ఒక రైతు మోటార్ వేసుకుని తన పొలానికి నీరు వాడుకుంటున్నారని, తమకు మాత్రం నీళ్లు వదలడం లేదన్నారు. వాన నీళ్లను పొదుపు చేసుకొని అవసరానికి వాడుకునే దుస్థితి ఇప్పుడు నెలకొందన్నారు. అధికారులకు,నాయకులకు ఎలక్షన్లో సమయంలో తాము గుర్తుకొస్తామని సమస్యలను పరిష్కరించేందుకు అడిగితే తమను పట్టించుకునే వాళ్లే కరువయ్యారన్నారు. చివరకు రేషన్ అందడం లేదు అని అధికారులకు తెలియజేసిన వారు తమ గ్రామానికి వచ్చిన పాపాన పోలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలని ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలని వారు వేడుకున్నారు.

# వీరాంజనేయ స్వామి ముఖ ద్వారాన్ని ప్రారంభించిన తెలుగుదేశం బద్వేల్ ఇంచార్జ్ రితీష్ రెడ్డి

**ప్రజాభూమి పోరుమామిళ్ల**



బలిజకోట శ్రీ వీరాంజనేయ స్వామి రహదారిలోని ప్రధాన మార్గంలో శ్రీ వీరాంజనేయ స్వామి ముఖద్వారాన్ని పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ నాయుడు తన సొంత ఖర్చులతో నిర్మించారు. ఈ ముఖద్వారాన్ని బద్వేల్ టిడిపి యువ నాయకుడు సమన్వయకర్త నితీష్ రెడ్డి గురువారం ప్రారంభించారు. అనంతరం ఆయన ప్రధాన రహదారిలో నుండి శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయాన్ని దర్శించుకుని అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా రితిష్ రెడ్డి మాట్లాడుతూ సర్పంచ్ ఎనమల సుధాకర్ నాయుడు బలిజ కోటలోకి ప్రవేశించే కూడలిలో ముఖద్వారాన్ని నిర్మించి ప్రజల గుండెల్లో నిలిచిపోయాడు అన్నారు. ఇలాంటి శాశ్వత నిర్మాణం వల్ల నాయకులు ప్రజల హృదయాల్లో ఉంటారని ఆయన పేర్కొన్నారు. అనంతరం సర్పంచ్ సుధాకర్ నాయుడు మాట్లాడుతూ బలిజకోట చాలా చరిత్ర కలిగిందని ఉదయగిరి కోటను నిర్మించిన విజయనగర సామ్రాజ్య రాజులు అక్కడ కోట నిర్మించి ఇక్కడ నుండి ఈ చుట్టుపక్క ప్రాంతంలోలను పరిపాలించే వారిని అందుకు గుర్తుగా కోట గుర్తులు నేటికీ ఉన్నాయన్నారు. కోట ముఖద్వారంలో శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయం నేటికీ ఉందన్నారు. దానికి గుర్తుగా శ్రీ కోటలోకి ప్రధానంగా ఉన్న రహదారిలో ముఖద్వారాన్ని నిర్మించామన్నారు. ఈ ముఖద్వారం శాశ్వతంగా ఉండిపోవాలని సహృదయంతో ఈ నిర్మాణం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు నగిరి భైరవ ప్రసాద్, బద్వేల్ మార్కెట్ యార్డ్ మాజీ అధ్యక్షులు చెరుకూరి చెనరాయుడు, సాధనకారి రంతు, టిడిపి సీనియర్ నాయకుడు కొండ కృష్ణారెడ్డి, కల్లూరు కృష్ణారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ షరీఫ్, మాజీ ఎంపిటిసి శెట్టెం ప్రతాప్, సీనియర్ నాయకులు ఇమామ్ హుస్సేన్, బిజ్జె భాష, నీటి సంఘం అధ్యక్షుడు తోట వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటియుసి ఆటో కార్మికులజిల్లా నాలుగవమహాసభలు విజయ వంతం చేయాలని కార్మికులకు పిలుపు

**ప్రజాభూమి పోరుమామిళ్ల**



ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ నాల్గవ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆటోవర్కర్స్ యూని యన్ జిల్లా నాయకులురవికుమార్ పిలుపునిచ్చారు.పోరుమామిళ్లఆర్టీసీ బస్టాండ్ ఆటో కార్మికులకు వారు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ జనవరి 21, 22 తేదీల్లో కడపలో జరుగు నాలుగో మహాసభలకు.ప్రతి ఆటో కార్మికులు పాల్గొనిజయప్రదం చేయాలన్నారు.కేంద్రరాష్ట్రప్రభుత్వా లు రవాణా రంగంలో ఉన్న లక్షలా ది ఆటో కార్మికుల కు భద్రతకల్పించ డంలో విఫలమయ్యారన్నారు. నూతన రోడ్డు రవాణా చట్టం తీసు కొచ్చి కార్మికులను జైలుకు పంపే పరిస్థితి తెచ్చారని వారు మండి పడ్డారు.ప్రమాదాల బారినపడి చనిపోయిన, వికలాంగులు అయిన ఆటో కార్మికుల కుటుంబాలకు భరోసా కల్పించడానికి ఆటో రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. నిత్యముపెరుగుతున్నపెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరలు వలన కార్మికులకు భారం కాకుండా డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలను జివిస్టి పరిధిలోకి తీసుకురావాలని,పెరిగిన డీజిల్ గెట్ పెట్రోల్,గ్యాస్ ధరలు తగ్గించా లని కార్మికుల అనేక పోరాటాలు చేసినప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయ రు. జీవో నెంబర్ 21,31 తీసుకొని వచ్చి ఆటో కార్మికులకు పైన్ల రూపం లో పెద్ద ఎత్తున రేట్లుపెంచడంఎంత వరకు సమంజసమని వారు ప్రభు త్వాన్ని ప్రశ్నించారు. ప్రైవేట్ ఆటో ఫైనాన్స్ వలన ఆటో కార్మికులు అధిక వడ్డీలు చెల్లించలేక తిరిగి ఫైనాన్సులకి ఆటోలని అమ్ముకుం టున్నారని తక్షణమే ఆటో కార్మికుల కు బ్యాంకుల ద్వారా వడ్డీ లేనిరుణా లు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్నటువంటి ఆటో కార్మికుల పై చేస్తున్న విధానాలపై జిల్లా మహాసభల్లో చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకొని ముందుకు వెళ్లాలని ఆటో కార్మికులకు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల అధ్యక్షులు వీరయ్య, మండల సహాయ కార్యదర్శి కేశవ, ఆటో యూనియన్ నాయకులు చంద్ర, రామయ్య, రేపు దిలీప్, కాశీం, శ్రీనివాసులు, వీరవల్లి, అధిక సంఖ్యలో కార్మికుల పాల్గొన్నారు

# అంతరిక్ష పరిశోధనల్లో సరికొత్త చరిత్ర సృష్టించిన భారత్

**స్పేడెక్స్ చారిత్రక విజయంపై ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపిన వైయస్సార్ ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి**

**ప్రజాభూమి పోరుమామిళ్ల**



అంతరిక్ష పరిశోధనల్లో భారత్ సరికొత్త చరిత్ర సృష్టించిందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి అన్నారు. స్పేడెక్స్ డాకింగ్ తో అంతరిక్షంలోని రెండు ఉపగ్రహాల్ని అనుసంధానం చేయడంలో చారిత్రక విజయం సాధించిన ఇస్రో శాస్త్రవేత్తలకు ఆయన అభినందనలు తెలిపారు. స్పేస్ డాకింగ్ టెక్నాలజీలో అమెరికా, రష్యా, చైనా దేశాల తరువాత నైపుణ్యం సాధించిన నాల్గవ దేశంగా మన భారతదేశం నిలిచిందన్నారు.ఈ మైలురాయి భారతదేశ సామర్థ్యాలలో గణనీయమైన ముందడుగును సూచిస్తుందని, గొప్ప అంతరిక్ష కార్యక్రమాలు మరియు మిషన్లకు మార్గం సుగమం చేస్తుందన్నారు. ఇస్రో శాస్త్రవేత్తల అంకితభావం మరియు ఆవిష్కరణలు ప్రపంచాన్ని ప్రేరేపిస్తూనే ఉన్నాయని, ప్రతి భారతీయుడిని గర్వపడేలా చేస్తున్నాయన్నారు. ఈ ప్రయోగం విజయవంతం ద్వారా ప్రపంచంలో మన దేశ ఖ్యాతిని పెంచిన శాస్త్రవేత్తలు,పరిశోధకులు, సాంకేతిక నిపుణులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. జయహో ఇస్రో జయ జయహో భారత్ అని ఎమ్మెల్సీ నివేదించారు.

# వృతి పట్ల నిబద్దత కలిగిన వ్యక్తి రావుల రామమునిరెడ్డి

**ప్రజాభూమి, ప్రొద్దుటూరు**



వృతి పట్ల నిబద్దత కలిగిన వ్యక్తి రావుల రామమునిరెడ్డి అని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి అన్నారు. గురువారం స్థానిక కొర్రపాడు రోడ్డులోని శ్రీచక్ర ఫంక్షన్హాల్ నందు రావుల రామమునిరెడ్డికి 91వ జన్మదినోత్సవం సందర్భంగా ఆయన కుమార్తెలు, అల్లుల్లు వసంత లక్ష్మి, బ్రహ్మారెడ్డి, నంద్యాల అరుణ, నంద్యాల రవీంద్రనాథరెడ్డి, కె. జే. వనజ, రఘురామిరెడ్డి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి మాట్లాడుతూ రామమునిరెడ్డి తమ ఊరికి 3 కిలోమీటర్ల దూరంలో ఉండే వెలవలి గ్రామంలోని రాజకీయ కుటుంబం నుండి వచ్చిన వారు కావడంతో నీతి, నిజాయితీగా ముక్కు సూటిగా ఉన్నది ఉన్నట్లు మాట్లాడేవారని, వృత్తిని గౌరవించు గుణం కలవారు అని, ఇంకా నిండు నూరేండ్లు ఆరోగ్యంగా ఉండి 100 సంవత్సరాలు కూడా జరుపుకోవాలని కోరారు. వక్తలు నరాల రామారెడ్డి, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు దస్తగిరి రెడ్డి, చెన్నారెడ్డి, రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ వారి నీతి నిజాయితీ, గొప్పగా వివరించారు. తదుపరి రామమునిరెడ్డి కూతురు వసంత లక్ష్మి, చిన్న అల్లుడు రఘురామిరెడ్డి మాట్లాడుతూ పిల్లలను చాలా క్రమ శిక్షణ తో పెంచడం వల్ల ఇంత గొప్ప వారిమయ్యామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రభు కుమార్ చక్కగా నడిపించారు. తదుపరి వరదరాజులరెడ్డిని వారి కుటుంబ సభ్యులు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున విశ్రాంత ఉద్యోగులు, ఏపీ ఎన్జీవో సభ్యులు, వారి బంధువులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఆర్. రమేష్ యాదవ్ కార్యాలయంలో పుట్టినరోజు వేడుకలు

**ప్రజాభూమి, ప్రొద్దుటూరు**



పట్టణంలోని వైఎస్ఆర్సిపి బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మరియు ఎమ్మెల్సీ ఆర్. రమేష్ యాదవ్ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్సీ అభిమానులు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు కేక్ కట్ చేసి ఘనంగా పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలలో నీలపాల రాముడు, సాధు ప్రసాద్, శ్రీధర్, సురేంద్ర, డిసి వంశీ, బ్రహ్మయ్య, సుధాకర్, ముని, వంశీ, షేక్ హాజీ, గోకుల్, వెంకీ సుబ్బు తదితరులు పాల్గొని రమేష్ యాదవ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# శ్రీరామ ఎత్తిపోతల పథకం ద్వారా ఒంటిమిట్ట చెరువుకు నీటి విడుదల

**రైతుల సంక్షేమమే ఎన్డీఏ కూటమి లక్ష్యం**

**అన్నమయ్య జిల్లా అధ్యక్షులు జగన్మోహన్రాజు, రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి రమేష్ నాయుడు,**


**ప్రజా భూమి ఒంటిమిట్ట:**



టిడిపి సీనియర్ నాయకులుఒంటిమిట్ట మండలంలోని చెరువుకు గురువారం మధ్యాహ్నం 12 గంటలకు అన్నమయ్య జిల్లా టిడిపి అధ్యక్షులు జగన్మోహన్ రాజు ఒంటిమిట్ట చెరువుకు నీటిని విడుదల చేశారు గత కొంతకాలంగా పైప్ లైన్ రిపేర్లు ఉండడం వలన చెరువులోకి నీరు విడుదల చేయలేకపోయారు అయితే జగన్మోహన్ రాజు చొరవ తీసుకుని పైప్ లైన్ ను మరమ్మత్తులు చేయించి ఇనుప పైపులు వేయించి జనవరి 16న గురువారం నాడు నీటిని విడుదల చేశారు అనంతరం మీడియాతో జగన్మోహన్ రాజు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నాసిరకం పైపులైను వేసినందువలన అనేక మార్లు పైపులు పగిలిపోవడంతో చెరువులోకి నీటిని విడుదల చేయుటకు అంతరాయం కలిగింది అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ విషయంలో అధిష్టానం దృష్టికి తీసుకుని వెళ్లి పైప్ లైన్ ను రిపేరు చేయించి చెరువులోనికి నీటిని వదలడం జరిగింది. కూటమి ప్రభుత్వం ఎప్పటికీ కూడా అవినీతికి ఆమడదూరన ఉంటుందని మీడియా ముందు జగన్మోహన్ రాజు ఒక్కడినించరు. అంతేకాకుండా మూడు కిలోమీటర్ల మేర ఇనుప పైపులు వేయించి పక్కాగా పైపులైనుకు ఎలాంటి అంతరాయం కలుగుకుండా చెరువులోకి నీటిని విడుదల చేస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి రమేష్ నాయుడు మరియు ఒంటిమిట్ట చెరువు నీటి సంఘం అధ్యక్షుడు పాటూరు గంగిరెడ్డి మరియు టిడిపి నాయకులు హరినాథ్ రెడ్డి మామిళ్ళ ఈశ్వరయ్య. రామకృష్ణయ్య ఒంటిమిట్ట చెరువు డైరెక్టర్ నరేబిళ్ళ బాల మునయ్య బిజెపి ఒంటిమిట్ట మండల అధ్యక్షుడు భాను ప్రకాష్ రాజు మరియు టిడిపి కార్యకర్తలు బిజెపి కార్యకర్తలు మండల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాష్ట్ర పోలింగ్ బూత్ సెక్రటరీగా పత్తి రవిచంద్ర

**ప్రజాభూమి మార్కాపురం**



మార్కాపురం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్సిపి కేంద్ర పార్టీ కార్యాలయం సోమవారం వెల్లడించిన రాష్ట్ర పార్టీ పదవులలో మార్కాపురం పట్టణానికి చెందిన శ్రీ పత్తి రవిచంద్ర ను రాష్ట్ర పోలింగ్ బూతు కమిటీ రాష్ట్ర కార్యదర్శిగా నియమించడం జరిగింది. పత్తి రవిచంద్ర గతంలో మార్కాపురం పట్టణ ప్రధాన కార్యదర్శిగా, పట్టణ జెసిఎస్ కన్వీనర్ గా నియోజకవర్గ కన్వీనర్ గా అంతరం 2024 ఎలక్షన్స్ లో పార్టీ తరపున మార్కాపురం గిద్దలూరు రెండు నియోజకవర్గాల ఎలక్షన్ ఇంచార్జిగా సమర్థవంతంగా పనిచేయడం జరిగింది అది గమనించిన జగనన్న రాష్ట్ర కార్యదర్శిగా అవకాశం కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా పత్తి రవిచంద్ర మాట్లాడుతూ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి నాపై నమ్మకంతో నాకు ఇచ్చిన బాధ్యతను నిర్వర్తిస్తానని ,పార్టీ పటిష్టతలో భాగం అవుతానని తెలిపారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో డాక్టర్లు, నర్సులు సమన్వయంతో పనిచేయాలి..

**ఆసుపత్రిలో సిసి రోడ్లు, డ్రైయినేజీని ఫిబ్రవరి 28వ తేదీ లోగా పూర్తిచెయ్యాలి..**
**ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాధమిక సేవలుతోపాటు స్పెషాలిటీ చికిత్సలు పొందే విధంగా చర్యలు..**
**ఏలూరు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మికతనిఖీ..**
**పౌర సరఫరాల శాఖ మరియు జిల్లా ఇన్ చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్..**
**ప్రజాభూమి,ఏలూరు**

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది సమన్వయంతో టీం స్పిరిట్ తో పనిచేసి పేదలకు వైద్యసేవలు అందించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు జిల్లా ఇన్ చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని నిర్వహించే డిఆర్సి సమావేశానికి హాజరయ్యే ముందు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్ చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ ఏలూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని మంత్రి ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ తనిఖీలో భాగంగా రోగులకు అందుతున్న వైద్య సేవలపై రోగులను కలిసి ఆరా తీశారు. ఎముకల విభాగంలో ఎముకలకు సంబంధించిన చికిత్స నిమిత్తం వచ్చిన వ్యక్తితో మంత్రి మాట్లాడుతూ ఉదయం ఆసుపత్రికి ఎన్నిగంటలకు వచ్చారని మంత్రి అడుగగా 9 గంటలకు వచ్చానాని మంత్రికి తెలిపారు. తొమ్మిది గంటలకు వచ్చిన రోగులను ఇంతవరకు చూడకపోవడంపై మంత్రి డాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించి రోగులకు సేవలు అందించాలని తెలిపారు. అదే విధంగా ఓపి కి సంబంధించిన సమాచారాన్ని అడిగి తెలుసుకొని రోజువారీ ఓపిలు ఎంత వచ్చేది, వాటికి సంబంధించిన కంప్యూటర్ లో నమోదు చేసిన నివేదికను మంత్రి పరిశీలించారు. బ్లడ్ బ్యాంక్ ను పరిశీలించి బోర్డులో వివరించిన వివరాలు తప్పుగా ఉండడం గమనించి సంబంధిత సెంటర్ ఇన్ ఛార్జిని మంత్రి నిలదీశారు. డ్రైయినేజీ, సిసి రోడ్లు, పంపు లీకేజి లకు సంబంధించి ఫిబ్రవరి 28వ తేదీ లోగా డ్రైయిన్ లు, సిసి రోడ్లు, పూర్తిచెయ్యాలని వైద్య విధాన పరిషత్ ఇఇ ని మంత్రి ఆదేశించారు. లేని పక్షంలో చర్యలు తీసుకుంటమని హెచ్చరించారు.కంటి విభాగాన్ని, ఐసియు, అభా రిజిస్టర్ ని మంత్రి తనిఖీ చేశారు. ఐసిలో వైద్య సేవలు పొందుతున్న రోగులను పరామర్శించి వారియొక్క ఆరోగ్య స్థితిగతులను, వైద్య సేవలను గురించి ఐసియు లో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ల వివరాలను అఢిగి తెలుసుకున్నారు. శ్యామ్ అనే వ్యక్తి మంత్రిని కలిసి తన భార్యా అంగవైకల్యంతో మంచానపడి జీవిస్తుందని 6 వేల రూపాయలు దివ్యాంగుల పెన్షన్ పొందుతున్నామని ,దీని స్థానంలో 15 వేలు రూపాయలు పించను మంజూరు చేయించమని మంత్రిని కోరగా మంత్రి ఆమెకు సంబంధించిన అర్జీని తీసుకొని విచారణ చేయిస్థామని తెలిపారు. ఆసుపత్రి తనిఖీ అనంతరం పాత్రికేయుల



సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో ఏలూరు జనరల్ ఆసుపత్రికి వైద్య సేవలు అందించడంలో మంచి పేరువుందని, జిల్లాలు విడుపోయినతర్వాత ఏలూరు జిల్లాలో జనరల్ ఆసుపత్రి ఉండటం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. 600 పడకలు గల ఈ ఆసుపత్రిలో డాక్టర్లు, నర్సిగ్ సిబ్బంది సమన్వయంతో టీం స్పిరిట్ తో రోగులకు వైద్య సేలవలు అందించలో సమాయత్తం చేయడానికి కృషిచేస్తాని తెలిపారు. ఆసుపత్రిలో డాక్టర్లు, నర్సింగ్ డిపార్ట్ పెంట్ వారీగా ఖాళీలు ఉన్నాయని, పేషెంట్ తరపున వీల్ చైర్స్ , పరికరాలు, యంత్రాలు, తర్వాత డిఆర్ సిలో జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి ఆధ్వర్యంలో శాసన సభ్యులతో ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన చర్యలను తీసుకోవడానికి కృషిచేస్తామని చెప్పారు. గుండెకు సంబంధించిన వైద్యులు ఈ ఆసుపత్రికి అవసరమని పార్లమెంట్ సభ్యులు, దాతల సహాయాన్ని కోరతామని, అలాగే రాబోయే రోజుల్లో అన్ని ప్రాధమిక వైద్య సేవలుతోపాటు స్పెషాలిటీ చికిత్స ఉండేలాగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

తనిఖీలో మంత్రి వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. యం.ఏస్.రాజు, ఉంగుటూరు శాసన సభ్యులు పత్సమట్ల ధర్మరాజు, పోలవరం శాసన సభ్యులు చిర్రి బాలరాజు మాజీ శాసన సభ్యులు గన్ని వీరాంజనేయులు, ఘంటా మురళి ,ఆసుపత్రి డాక్టర్లు, నర్సులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# జాతీయ రహదారులు భద్రత మాసోత్సవాలు..

**జనవరి 16 నుంచి ఫిబ్రవరి 15 వరకు..**
**రహదారి భద్రత..ప్రతిఒక్కరి బాధ్యత..**
**హెల్మెట్ ధారణ పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ముమ్మరం చేయాలి..**
**జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి..**
**ప్రజాభూమి,ఏలూరు**



ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలు నివారణ సాధ్యమని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పేర్కొన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో "జాతీయ రహదారులు భద్రత మాసోత్సవాలు – 2025" గోడప్రతులను కలెక్టర్ వెట్రిసెల్వి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ రహదారి ప్రమాదాలను నివారించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ, ఆర్ అండ్ బి, పోలీస్, పంచాయితీరాజ్, ఎన్ హెచ్ తదితర శాఖలు కూడా భాగస్వామ్యం చేయాలన్నారు. మానవ తప్పిదాల వల్లే 75 శాతం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. పరిమితికి మించివేగం, మద్యంసేవించి వాహనం నడపడం వల్ల సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. రోడ్డు ప్రమాదాల నివారణపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చే కార్యక్రమాలను ముమ్మరం చేయాలని సూచించారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు నేపథ్యంలో ఏలూరు జిల్లాలో జనవరి 16 వ తేదీ నుంచి ఫిబ్రవరి 15 వరకు భద్రత పై ప్రజల్లో అవగాహన కల్పించడం జరుగు తోందన్నారు. ముఖ్యంగా వాహనాలు నడిపే వారికీ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం చేపట్టాలని సూచించారు. ఆటో డ్రైవర్లు కు ట్రాఫిక్ నియమావళి , జాతీయ రహదారులు పై వాహనాలు నడిపే క్రమంలో తీసుకోవలసిన జాగ్రత్తలు పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా హెల్మెట్ ధారణ పై ప్రత్యేక ప్రచార కార్యక్రమాలను చేపట్టాలన్నారు. యువతకు, ఆటో డ్రైవర్లు కు, మహిళలకి జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక రహదారుల భద్రత పై కార్యక్రమాలను విస్తృత స్థాయిలో చైతన్యం కలిగించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఇన్ చార్జి ఉపరవాణా శాఖ అధికారి కెవిఎస్ఎంవి కృష్ణారావు మాట్లాడుతూ ఈఏడాది రహదారి భద్రత ప్రచారానికి సంబంధించి "శ్రద్ధవహించండి" అనే నినాదంతో జాతీయ రహదారులు భద్రత మాసోత్సవాలను జనవరి 16 నుంచి ఫిబ్రవరి 15 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాహన చోదకులకు, యువతకు , ఆటో డ్రైవర్లు కు ట్రాఫిక్ నియమావళి పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో, పట్టణాల్లో ప్రజా ప్రతినిధులు, ప్రజల భాగస్వామ్యం తో నెల రోజుల పాటు అందుకు అనుగుణంగా రూట్ మ్యాప్ సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. చోధకులకి అవగాహన కల్పించడం, ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆటో డ్రైవర్లు, భారీ వాహనాలను నడిపే వారికీ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో ఆర్ టి సి డిఎం బి. వాణి, మోటారు వాహనాల ఇన్స్పెక్టర్లు భీమారావు, జి. ప్రసాదరావు, అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్లు కుమారి ప్రజ్ఞ, జగదీష్, బద్దు, నరేంద్ర, నెహ్రూకుమార్, ట్రాఫిక్ ఎస్సై మధు,తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి భవనం పై పడిన భారీ చింత చెట్టు

**ప్రజాభూమి, వి.ఆర్.పురం**



మండల పరిధి సీతంపేట గ్రామం వద్ద అంగన్వాడి భవనంకి ఎదురుగానున్న భారీ చింత చెట్టు అంగన్వాడి భవనం మీద బుధవారం పడింది. విద్యార్థులకు సంక్రాంతి సెలవులు కావడంతో, విద్యార్థులు ఎవరు అక్కడ లేకపోవడం, ఆ రహదారికి కొద్ది దూరంలో పాఠశాల కూడా ఉంది, ఆ పాఠశాలకు కూడా సంక్రాంతి సెలవులు రావడంతో విద్యార్థులు ఎవరు తిరగకపోవడం వల్ల చాలా ప్రమాదం తప్పింది. నేలకొరిగిన ఆ చెట్టు వల్ల విద్యార్థులు పాఠశాలకు వెళ్లాలన్నా, అంగన్వాడీ కేంద్రానికి వెళ్లాలన్నా రహదారి సౌకర్యం లేదు, సోమవారం నుంచి పాఠశాలలు అంగన్వాడి కేంద్రం పునః ప్రారంభమవుతాయి కనుక వెంటనే సంబంధిత అధికారులు స్పందించి పడిన ఆ చెంత చెట్టును తొలగించాలని స్థానిక గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# పరిశ్రమల్లో ఇంటర్న్‌షిప్ అవకాశాలు

**ప్రజాభూమి ప్రతినిధి రాజమహేంద్రవరం**



తూర్పు గోదావరి జిల్లా పరిధిలో ప్రధాన మంత్రి ఇంటర్న్‌షిప్ పథకం కింద యువతకు ప్రముఖ కంపెనీలు, పరిశ్రమల్లో ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి యం పెరుమళ్ళా రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.దేశ వ్యాప్తంగా ప్రముఖ టాప్ – 500 కంపెనీలో కోటి మందికి నైపుణ్యాలు కల్పించడమే పథకం లక్ష్య మన్నారు. అభ్యర్థులు రెగ్యులర్ కోర్సుల్లో నమోదై ఉండకూడదని, ఆన్ లైన్ దూర విద్య కోర్సులను అభ్యసిచవచ్చుని వెల్లడించారు. ప్రస్తుతం ఫుల్ టైం ఉద్యోగం చేస్తున్న వారు అనర్హులనీ తెలియ చేశారు. కుటుంబ ఆదాయం సంవత్సరానికి రూ.8 లక్షల కంటే ఎక్కువ ఉండకూడదని, ప్రభుత్వ ఉద్యోగం కలిగి ఉండకూడదన్నారు. పదో తరగతి, పాలిటెక్నిక్, ఐ టి ఐ, బీ ఏ, బీయస్సీ, బీ–ఫార్మసీ, బీబీఏ వంటి డిగ్రీ చదివి ఉండి, అభ్యర్థుల వయస్సు 21 నుండి 24 వయసు ఉన్న వారు అర్హులు అని తెలిపారు. ఎంపికైన వారికి నెలకు రూ 5,000 స్టైఫండ్ ఇస్తారు అని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు . వెబ్ సైట్ లో 2025 జనవరి 21 లోపు దరఖాస్తు చేసుకోవాలనీ విజ్ఞప్తి చేశారు.

# లయన్స్ విజన్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ

**ప్రజాభూమి ప్రతినిధి కాకినాడ**




రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ కార్యాలయంలో లయన్స్ క్లబ్ కాకినాడ విజన్ ఆధ్వర్యంలో ఎం. కృష్ణమూర్తి జయంతి సందర్భంగా వారి సతీమణి లయన్ మీనాక్షి సౌజన్యంతో ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు నిత్యవసర సరుకులు, భోజన ప్యాకెట్లు పంపిణీ జరిగింది .ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు ఎన్ వి ఎస్ ఎల్ ప్రసూన మాట్లాడుతూ ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా పరులకు సేవ చేయడంలో గల ఆనందానికి, తృప్తికి వెలకట్టలేమని అన్నారు. క్లబ్ కార్యదర్శి శ్రీదేవి రెడ్డి మాట్లాడుతూ ప్రతి నెల తమ క్లబ్ తరపున ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు నిత్యవసర సరుకులు అందజేస్తున్నామని అన్నారు. ఎంత పుణ్యం చేసుకుంటే అంత ఫలాన్ని భగవంతుడు ప్రసాదిస్తాడు కాబట్టి ప్రతి వ్యక్తి దానధర్మాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, డాక్టర్ శిరీష, రేలంగి బాపరాజు ,రాజా తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లిని దర్శించుకున్న మంత్రి సుభాష్...!

**ప్రజాభూమి,రామచంద్రపురం**

రామచంద్రపురం నియోజవర్గం కే .గంగవరం మండలం బాలాంతరం గ్రామంలో వేంచేసియున్న శ్రీదొడ్డిగంగమ్మతల్లి అమ్మవారి జాతర మహొత్సవంలో భాగంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి శభాష్ ఆలయానికి వెళ్లి దర్శించుకున్నారు. కాగా మంత్రి సుభాష్ రాకతో ఆయనకి గ్రామంలో స్థానిక కూటమి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు.సుభాస్ వెంట స్థానిక స్వర్గీయ ఉంగరాల పలనాయుడు కుమారులు భీమశంకర్ లతోపాటు స్థానిక కుటమి నాయకులు పాల్గొన్నారు.



# శ్రీ మూలస్థాన ఎల్లమ్మ తల్లికి పట్టు వస్త్రాలసమర్పించిన ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులు..!

**శ్రీ కోదండరామ ఆలయం నుండి పట్టు వస్త్రాలతో సాంప్రదాయ బద్ధంగా బయలుదేరిన ఎమ్మెల్యే...**
**కొండ చుట్టూ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పణ..**
**ప్రజాభూమి,చంద్రగిరి:**




చంద్రగిరిలో సంక్రాంతి పండుగ సందర్భంగా శ్రీ మూలస్థాన ఎల్లమ్మ తల్లి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ప్రత్యేక గా జరుపుకునే ఈ ఉత్సవాలలో భాగంగా గురువారం జరుగుతున్న కొండ చుట్టూ ఉత్సవాలు ఘనంగానిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో టిటిడి తరపున అందిస్తున్న పట్టు వస్త్రాలను సాంప్రదాయ బద్ధంగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతుల చేతులు మీదుగా శ్రీ మూలస్థాన ఎల్లమ్మ తల్లికి అందించారు. ఈ క్రమంలోముందుగా శ్రీ కోదండ రామాలయానికి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి సుధా రెడ్డి దంపతులు చేరుకున్నారు. ఆలయ అర్చకులు ఆహ్వానం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాల అందించి దంపతులను ఆశీర్వదించారు. సాంప్రదాయ బద్దంగా శేష వస్త్రంతో ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు తలపాగా చుట్టారు. పట్టు వస్త్రాలను తల పైన పెట్టుకొని మేళ తాలాలతో, మంగళ వాయిద్యాలతో, కోలాటాల నడుమ శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయానికి పట్టు వస్త్రాలతో ఎమ్మెల్యే దంపతులు చేరుకున్నారు. ఆలయ పూజారి కమిటీ సభ్యులతో కలసి పూర్ణకుంభంతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికి అమ్మవారి ప్రత్యేక దర్శనాన్ని ఏర్పాటు చేశారు. అమ్మవారి తీర్థ ప్రసాదాలను ఆలయ ఈవో మమత,ఉత్సవ కమిటీ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి ఎమ్మెల్యే దంపతులకు అందించి అర్చకులు ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పల్లి నేని సుబ్రహ్మణ్యం నాయుడు,జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.గౌస్ బాషా,వి. రమేష్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి కొండూరు ప్రవీణ్ రాయల్, సక్కూరి ధనుంజయ రెడ్డి,కాపు వీధి సునీల్ రెడ్డి,రాజులు గారి వినోద్ రెడ్డి,తులసి రెడ్డి,మునిరత్నం రాయల్,డిష్ గోపి,కే. శంకర్,ఉగ్రాణం గురునాథం రెడ్డి, రాజా రాయల్, మండల మైనారటీ అధ్యక్షులు మన్సూర్,కే.కే. మూర్తి,హుస్సేన్,గ్యాస్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా చంద్రగిరి కొండచుట్టు ఉత్సవాలు..!

**సంక్రాంతి పండుగ సందర్భంగా శ్రీ మూలస్థాన ఎల్లమ్మ తల్లి సంక్రాంతి ఉత్సవాలు...**
**ప్రజాభూమి, చంద్రగిరి:**



చంద్రగిరి శ్రీ మూలస్థాన ఎల్లమ్మ అమ్మవారి సంక్రాంతి మహొత్సవాలలో భాగంగా కొండచుట్టు ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. గురువారం ఉదయం అభిషేకం, విశేష పూజలు నిర్వహించారు. ముందుగా చంద్రగిరి సంక్రాంతి పండుగ సందర్భంగా శ్రీ మూలస్థాన ఎల్లమ్మ తల్లి పండుగ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ప్రత్యేక ఘనంగా జరుపుకునే ఈ ఉత్సవాలలో భాగంగా గురువారం జరుగుతున్న కొండ చుట్టూ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో టిటిడి తరపున అందిస్తున్న పట్టు వస్త్రాలను సాంప్రదాయ బద్ధంగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సుధా రెడ్డి దంపతుల చేతులు మీదుగా శ్రీ మూలస్థాన ఎల్లమ్మ తల్లికి అందించారు. సాయంత్రం అమ్మవారిని వివిధ సుగంధ భరిత పుష్పాలు, బంగారు ఆభరణాలతో విశేష అలంకరణ చేసి అశ్వవాహనంపై అధిష్టింపజేశారు. ఆలయం నుండి అమ్మవారి వాహనం మేళతాళాలు, మంగళ వాయిద్యాలతో ధర్మ రాజుల ఆలయం వద్దకు చేరుకున్నారు. కొండచుట్టు మహొత్సవాలలో అమ్మవారి ముందు భీమసేనుడు, అర్జునుడు, ద్రౌపది సమేతంగా పయనమవగా వారిని అనుసరిస్తూ అమ్మవారు భర్తజన రక్షణకు బయలుదేరారు. సాయంత్రం 5 గంటలకు బయలుదేరిన అమ్మవారు చంద్రగిరి పాతపేట, వెంకటం పేట, అగరాల, ఐతేపల్లి, పులిత్తివారిపల్లి, కొటాల, నాగయ్యగారిపల్లి, రెడ్డివారిపల్లి మీదుగా ఊరేగుతూ శుక్రవారం ఉదయం చంద్రగిరికి చేరుకుంటారు. ఈ నేపథ్యంలో ఆయా గ్రామాలలో ప్రజలు తమను అనుగ్రహించేందుకు విచ్చేస్తున్న అమ్మవారికి గ్రామస్థులు రాత్రి వేళ పూర్తి స్థాయిలో నిరీక్షిస్తారు. ఊరేగింపుగా వచ్చిన అమ్మవారిని పూజించి ఆపై గ్రామస్తులకు, వాహన మోతదారులకు అన్నదానాలు, తేనీరు వంటివి అందిస్తారు. చంద్రగిరిలోనే కాకుండా ఈ గ్రామీణ ప్రాంతాల ప్రజలు కొండచుట్టును స్థానిక పండుగగా భావించి అత్యంత పవిత్రంగా జరుపుకుంటారు. ఎమ్మెల్యే పులివర్తి నాని వాహనాలతో పాటు నడుచుకుంటూ బైపాస్ జంక్షన్ వద్దకు చేరుకున్నారు. ఈ వాహన సేవకు తిరుపతి వెస్ట్ డిఎస్పీ పర్యవేక్షణలో సీఐ, ఎస్ఐ లతో పాటు చంద్రగిరి స్టేషన్ సిబ్బంది, ఇతర స్టేషన్ ల బలగాలతో పటిష్ట భద్రతా చర్యలు చేపట్టారు.



# తన కూతురితో మొదటి సంక్రాంతిచేసుకొనివ్వకుండాచేశారు..!

**ఎచంద్రగిరి పోలీస్ స్టేషన్ వద్ద ఆవేదన వ్యక్తం చేసిన మంచు మనోజ్..**
**ప్రజాభూమి,చంద్రగిరి:**




నా కూతురుతో మొదటి సంక్రాంతి కూడా చేసుకోనివ్వకుండా చేశారని సినీ నటుడు శ్రీ విద్యానికేతన్ విద్యాసంస్థల చైర్మన్ మంచు మోహన్ బాబు చిన్న కుమారుడు మంచు మనోజ్ చంద్రగిరి పోలీస్ స్టేషన్ ముందుఆవేదన వ్యక్తం చేశారు.చంద్రగిరి పోలీస్ స్టేషన్ లో డీఎస్పీ ప్రసాద్ రావు ,సిఐ సుబ్బరామిరెడ్డిలతో ఒక గంట పాటు కలిసి మాట్లాడారు.అనంతరం పోలీస్ స్టేషన్ వద్ద గురువారం మధ్యాహ్నం మంచు మనోజ్ తన సతీమణి భూమా మౌనికతో కలిసి మీడియా సమావేశంనిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా సంక్రాంతికి వచ్చానని చెప్పారు.అయితే సంక్రాంతి జరుపుకునే అదృష్టాన్ని నాకు దూరం చేశారని ఆవేదం వ్యక్తం చేశారు.నా కుటుంబంలో నెలకొని ఉన్నసమస్యలను పరిష్కరించమనిముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని గానీ,యువ నాయకుడు,మంత్రి నారా లోకేష్ ను గానీ ఎమ్మెల్యే పులివర్తినానీతోపాటు ఎవరిని తాను అడగలేదని చెప్పారు.మంత్రి నారా లోకేష్ నిమర్యాదపూర్వకంగాకలిశాను అని తెలిపారు.తమ కుటుంబంలోమాట్లాడుకుంటే సర్దుకుపోయే సమస్యలు మాత్రమే ఉన్నాయన్నారు.నా ఫోటోలు వున్న ఫ్లెక్సీలను తొలగించడం,నాతో తిరగకూడదనిబెదిరించడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు.పెద్దలైన అవ్వ తాతల సమాధుల వద్దకు వచ్చానుగాని సమస్యలు సృష్టించడానికి రాలేదని చెప్పారు.వారు నాపై తప్పుడు ఫిర్యాదు చేశారనిమండిపడ్డారు.ప్రెస్ మీట్ చివరలో కడుపునొప్పితో ఇబ్బంది పడుతూ మంచుమనోజ్ కళ్ళలో నీళ్లు పర్యంతమయ్యారు. మనోజ్ ను చూసి ఆయన సతీమణి భూమ మౌనిక తట్టుకోలేక కళ్ళ నీళ్లు పెట్టుకున్నారు. మంచు మనోజ్ అనుచరులు పళణి, వినాయక లు తమ పైన విద్యానికేతన్ వద్ద భౌతిక ధాడులు జరిగాయనిచంద్రగిరి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

# తుమ్మలగుంటలోఘనంగా కల్యాణ వెంకటేశ్వరస్వామి పార్వేట ఉత్సవం..!

**ప్రజా భూమి, చంద్రగిరి:**

తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి పార్వేట ఉత్సవం గురువారం ఘనంగా జరిగింది. ఒక తిరుచ్చిలో శ్రీ మలయప్ప స్వామి, మరో తిరుచ్చిలో శ్రీకృష్ణ స్వామి వేంచేయగా.. పార్వేట మండపంలో పుణ్యాహవచనం, ఆరాధన, నివేదన చేసి హారతులు ఇచ్చారు. అనంతరం శ్రీకృష్ణస్వామి వారిని సన్నిధి యాదవ పూజ చేసిన చోటుకు తీసుకెళ్లి పాలు, వెన్న, హారతులు సమర్పించారు. ఆ తర్వాత శ్రీ మలయప్పస్వామి వారు కొంత దూరము పరుగెత్తగా.. ఆయన తరపున అర్చకులు బాణమువేసిన తర్వాత వెనక్కి వచ్చారు. ఇలా మూడుసార్లు చేశారు. ఆ తర్వాత తిరిగి ప్రధాన ఆలయం వద్దకు ఉత్సవ మూర్తులను తీసుకురావడంతో పార్వేట ఉత్సవం ముగిసింది. ఈ ఉత్సవంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చెవిరెడ్డి లక్ష్మీ



దంపతులు హాజరయ్యారు.ఆలయంలో సుప్రభాత సేవ పునః ప్రారంభంపవిత్ర ధనుర్మాసకాలం మంగళవారం నాడు ముగియడంతో బుధవారం నుండి శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో సుప్రభాత సేవ పునః ప్రారంభమ్కెంది. గత ఏడాది డిసెంబరు 16 నుండి జనవరి 14 వరకు ఆలయంలో సుప్రభాతం స్థానంలో గోదా తిరుప్పావై పారాయణం జరిగిన విషయం విదితమే. సరిగ్గా నెల రోజుల విరామమం తరువాత శ్రీవారి సుప్రభాతసేవ పునః ప్రారంభం కావడం విశేషం.

# చిన్నారులు చక్కని ముగ్గులు వేయడం శీలగ్రామాకే ప్రత్యేకత...!



**శివ ఇలాంటి కార్యక్రమాలు చేయడం గర్వంగా ఉంది.**
**సాంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా రంగవల్లు తీర్చిదిద్దారు.**
**గత రంగవల్లి కార్యక్రమాలకు బిన్నంగా ఇక్కడ చిన్నారు వేయడం ఆశ్చర్యాన్ని కలిగించింది.**
**మంత్రి సుభాష్ చే రంగవల్లి విద్యార్థులకు బహుమతులు అందజేత.**
**ప్రజాభూమి,కాజులూరు**

సమాజం పట్ల ఇంకా అవగాహన లేని చిన్నారులు ఇక్కడ ఇలాంటి చక్కని ముగ్గులు వేయడం తనకు ఆశ్చర్యం కలిగించిందని ఈరంగవల్లి కార్యక్రమం శీల గ్రామానికి ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. కాజులూరు మండలం శీల గ్రామంలో మండల జనసేన యువత అధ్యక్షులు కూనపురెడ్డి శివకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన రంగవల్లి పోటిలు కార్యక్రమానికి మంత్రి సుభాష్ ముఖ్యఅతిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మంత్రి శభాష్ తొలుత రంగవల్లి పోటీలు కార్యక్రమాన్ని కూటమి నేతలతో కలిసి ముగ్గులు పరిశీలించారు .శివారుగా నాలుగైదుచోట్ల పలువురు చిన్నారులు వేసిన ముగ్గులు ఆయన్ని ఆశ్చర్యపరచడమే కాకుండా కొంతసేపు ఆలోచింపచేసాయని ఆయన ఈసందర్భంగా పేర్కొన్నారు. తాను ఇప్పటివరకు నాజీవితంలో 20 నుంచి 30 చోట్ల రంగవల్లి పోటీలకు న్యాయం నిర్నేతగా వెళ్ళడం జరిగిందని మొదటిసారిగా చిన్నారులు వేసిన ముగ్గులు ఇక్కడ నన్ను ఆశ్చర్యాన్ని కలిగించాయని మంత్రి పేర్కొన్నారు.దీంతో ఆయన వెంటనే స్పందించి ఆచిన్నారులను దగ్గరకు చేర్చుకుని వాళ్లతో కొంతసేపు ముచ్చడించారు . దీంతో ఆయన మరింత ఆశ్చర్యానికి గురై ముచ్చటపడి వారందరికీ ప్రత్యేకంగా ఆయన ఆ చిన్నారులకు ఆర్థికంగా కొంత సొమ్మును అందజేశారు . అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ సాంస్కృతి సాంప్రదాయాలు పాటిస్తూ రంగవల్లి కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనందంగా ఉందని ఇదే కాకుండా గ్రామంలో గాంధీ జయంతి వంటి కార్యక్రమాలు జనసేన మండల యూత్ అధ్యక్షులు శివకృష్ణ నిర్వహించడం తనకు గర్వంగా ఉందని మంత్రి ఈ సందర్భంగా సుభాష్ పేర్కొన్నారు. తొలుత రామచంద్రపురం జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ




డైరెక్టర్ ఘంటా స్వరూప దేవిలు సంక్రాంతి సంబరాల యొక్క విశిష్టతను ప్రత్యేకతను తెలియజేశారు. అలాగే శివకృష్ణ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం పట్ల వారు ఈసందర్భంగా అభినందించారు. అనంతరం మంత్రి చేతులమీదుగా ప్రధమ బహుమతి వెల్ల గ్రామానికి చెందిన తోట సత్య,ద్వితీయ పెచ్చెట్టి మోహన లక్ష్మీ ప్రియా , తృతీయ బహుమతి,వాసిరెడ్డి అనూష,,బహుమతులుగా వాషింగ్ మిషన్, వెట్ గ్రైండర్, కరెంట్ కుక్కర్ లను అందజేశారు . అలాగే నాలుగు ప్రత్యేక బహుమతులతో పాటు పోటీల్లో పాల్గొన్న వారందరికీ బహుమతులు అందజేశారు అంతేకాకుండా జనసేన యువనేత బంధనపూడి సర్పంచ్ దేగల తిరుమలవేణి సత్యనారాయణ తనయుడు డాక్టర్ దేగల నాగేంద్ర రంగవల్లి పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు సుమారు 500 రూపాయలు విలువచేసే చీరని ఒక్కొక్కరికి బహుమతిగా అందజేశారు. ఇంతటితో ఆగకుండా శీల గ్రామంలో జీర్ణస్థితికి చేరుకున్న కోదండ రామాలయం పున్న: నిర్మాణం చేస్తే తన వంతు విరాళంగా రెండు లక్ష రూపాయలు ఇస్తానని సందర్భంగా గ్రామస్తులకు సభాముఖంగా హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రంగవల్లి పోటీల్లో జనసేన సంక్రాంతి సంబరాలు అనే ముగ్గు చూపర్లను ఆకట్టుకుంది .ఈ కార్యక్రమంలో మండల జనసేన అధ్యక్షులు బొండా వెంకన్న, జనసేన నాయకులు అన్యం శ్రీరామచంద్రమూర్తి, చోడిశెట్టి శ్రీను,గరగ కొండలరావు,మాదవరపు రాంబాబు, వాసిరెడ్డి వీరబాబు, గ్రామస్తులు కూటమినాయా శ్రేణులు, పలువురు మహిళలు,తదితరులు పాల్గొన్నారు

## యోగా గురువును సన్మానించిన జ్యోతుల శ్రీనివాసు

**ప్రజాభూమిప్రతినిధి,పిఠాపురం**




కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో ఆంధ్రప్రదేశ్ యోగ భారత్ ఫౌండేషన్ అధ్యక్షులు జ్యోతుల శ్రీనివాసు యోగ భారత్ ఫౌండేషన్ చైర్మన్ యోగరత్న జ్యోతుల నాగేశ్వరరావును గొల్లప్రోలులో గల ఆయన స్వగృహానికి జ్యోతుల శ్రీనివాసు బృందం వెళ్ళి ఘనంగా సన్మానించారు.గత 25 సంవత్సరాలుగా రెండు తెలుగు రాష్ట్రలతో పాటు ఇతర దేశాలలో ఉంటున్న అనేక వేల మందికి యోగ థెరఫీ పై అవగాహన కల్పిస్తూ బిపి,షుగర్,ఆస్తమా, మోకాళ్ళు, నడుము నొప్పులు, థైరాయిడ్ మొదలగు శారీరక మానసిక సమస్యలకు యోగ థెరఫీ విధానంలో యోగశిక్షణ అందిస్తున్నందుకు గానుగ్లోబల్ హ్యూమన్ ఫీస్ యూనివర్సిటీ జ్యోతుల నాగేశ్వరరావుకు డాక్టరేట్ కు ఎంపిక చేసింది.చెన్నై లో జరిగిన యూనివర్సిటీ స్నాతకోత్సవాల్లో భాగంగా వైస్ ఛాన్సలర్ డాక్టర్ కె.వెంకటేష్, చైర్మన్ డాక్టర్ మాన్యులు యోగ గురువు జ్యోతుల నాగేశ్వరావుకు డాక్టరేట్ ప్రధానంచేసారు.అవార్డుల ప్రధాన ఉత్సవకార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శ్రీలంక సైన్స్ అండ్ టెక్నాలజీ ఉత్తరాది సలహాలమండల సభ్యులు ఎస్.కె.సిరిల్,తమిళనాడు ప్రభుత్వ మాజీ చీఫ్ సెక్రటరీ కె.సంపత్ కుమార్,(ఐఏఎస్) చెన్నై, అసిస్టెంట్ కమిషనర్ కె.రాజారవి,మాజీ అదనపు పోలీస్ సూపరైంట్ డాక్టర్ ఎన్.రామచంద్రన్,స్కౌట్ అండ్ గైడ్స్,జాతీయ కమిషనర్ కె.ఎస్.కుమార్ తదితరుల ఉన్నారు.డాక్టరేట్ పొందిన యోగ గురువు జ్యోతుల నాగేశ్వరావును ఆంధ్రప్రదేశ్ యోగ భారత్ ఫౌండేషన్ అధ్యక్షులు జ్యోతుల శ్రీనివాసు, ప్రధాన కార్యదర్శి మేకల కృష్ణ మరియు సాయిప్రియ సేవాసమితి సభ్యులు జ్యోతుల సీతారాంబాబు,కందా శ్రీనివాసు, గంటా గోపి మరియు సూరిపిరెడ్డి తదితరులు యోగ గురు జ్యోతులను ఘనంగా సత్కరించారు.జ్యోతుల శ్రీనివాసు మాట్లాడుతూ గురూజీ జ్యోతుల నాగేశ్వరరావు గత 25 సంవత్సరాలుగా యోగ భారత్ ఫౌండేషన్ స్థాపించి ఆంధ్రప్రదేశ్,తెలంగాణ మరియు దక్షిణభారతదేశం నందు యితర రాష్ట్రాలలో,అమెరికా,జపాన్,జర్మనీ,బెహరన్,దుబాయ్ తదితర దేశాలలో నివాసం ఉంటున్న వేలాదమందికి యోగ విద్యా,యోగ థెరఫీలో ప్రత్యేక క్లాసులు నిర్వహించి,అనేక రకాల రుగ్మతలను తగ్గించుటకు యోగ,యోగ థెరఫి విధానాలను తెలియజేయుచున్నారని, అదేవిధంగా ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాల్లో 100కు పైగా వర్క్ షాపులను నిర్వహించి అనేక మందికి యోగపై తర్ఫీదు ఇచ్చారని ఈ సందర్భంగా జ్యోతుల శ్రీనివాసు జ్యోతుల నాగేశ్వరరావు సేవలను కొనియాడారు.

## కోడిపందాల్లో జీపు గెలుచుకున్న గోల్డ్ మెన్ డాక్టర్ నాగేంద్ర....!

**ప్రజాభూమి, రామచంద్రపురం**



కాజులూరు మండలం బంధనపూడి గ్రామ సర్పంచ్ తిరుమల వేణి సత్యనారాయణ తనయుడు డాక్టర్ నాగేంద్ర (గోల్డ్ మెన్ )కోడిపందాల్లో జీపుని గెలుచుకుని బహుమతిగా పొందారు. కాకినాడ జిల్లా కరప మండల పరిధిలోని జనసేననేత కొండబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన కోడిపందాల పోటీలలో కాజులూరు మండలం బంధనపూడి గ్రామ సర్పంచ్ దేగల తిరుమల వేణి కుమారుడు దేగల నాగేంద్ర (గోల్డ్ మెన్) విజేతగా నిలిచారు. దీంతో కోడిపందాల నిర్వాహకులు కారును నాగేంద్రకు బహుకరించారు. దీంతో కోడిపందాల నిర్వాహకులు, జనసేన నాయకులు కూటమి నాయకులు పెద్ద ఎత్తున హాజరై హర్షం వ్యక్తం చేశారు . గత ఏడాది ఈ గోల్డ్ మాన్ నాగేంద్ర బుల్లెట్ బైక్ ను గెలిచిన గెలుచుకునే విజయం సాధించగా ప్రస్తుతం జీపుని గెలుచుకోవడంతో ఆయన అభిమానులు, జనసేన నాయకులు, ఆపార్టీ శ్రేణులు, భారీ ఎత్తున తరలి వచ్చి ఆయనకు అభినందనలు తెలియజేశారు.ద

## అగ్నిప్రమాదం బాధితులు పరామర్శించిన వర్మ

**ప్రజాభూమిప్రతినిధి,పిఠాపురం**



కాకినాడ జిల్లాపిఠాపురం నియోజకవర్గం పిఠాపురం మండలం చిత్రాడ గ్రామంలో ఏబీసీ కాలనీలో షేక్ శుభాని తాటాకు ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటల్లో పూర్తిగా దగ్ధమైన విషయాన్ని తెలుసుకొని తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ అక్కడకి వెళ్లి ఘటనా స్థలాన్ని పరిశీలించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, 5000 రూ.లు ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది. అదే విధంగా గొల్లప్రోలు టౌన్ పార్టీ శ్రేణులు శ్రీ.గండే నాగేశ్వర రావు స్లీపర్స్ షాపు విధ్యుత్ షార్ట్ సెక్యూర్టీ వల్లన పూర్తిగా మంటల్లో దగ్ధం అయి సుమారుగా 8లక్షలు రూ.లు నష్టపోయారు, వారిని పలకరించి ప్రభుత్వము నుండీ నష్ట పరిహారం అందేలా చేస్తామని తెలిపారు, మరియు గొల్లప్రోలు టౌన్ పార్టీ శ్రేణులు శ్రీ గంధం నాగేశ్వర రావు కత్తి ప్రమాదానికి గురైనా కారణంగా వారిని పలకరించి, ఆరోగ్యం కోసం తెలుసుకుని మెడిసిన్ నిమిత్తం 5000/- రూ.లు ఆర్థిక సహాయంజేశారు.

## అయితపూడిలో వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులు నిరుపేదలకు బట్టలు స్వీట్లు పంపిణీ....!

**వారసత్వంగా కొనసాగుతున్న కార్యక్రమానికి విశేష స్పందన.**
**వివిధ గ్రామాల చెందిన నాలుగు వందల మందికిపైగా పంపిణీ.**
**టిడిపి నేత,మాజీ సర్పంచ్ కొల్లు వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పంపిణీ.**
**ప్రజాభూమి, కాజులూరు.**



సీనియర్ టిడిపి నేతఅయితపూడి మాజీ సర్పంచ్, సామాజిక సేవా తత్పరుడు, కొల్లు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆయన కుటుంబ సభ్యులతో నిరుపేదలకు అయితపూడి గ్రామంలో అట్టహాసంగా బట్టలు స్వీట్లు పంపిణీ జరిగింది. కాజులూరు మండలం ఐతపూడి గ్రామంలో వారసత్వంగా కొనసాగుతున్న ఈ కార్యక్రమాన్ని సంక్రాంతి సందర్బంగా బట్టలు, స్వీట్స్ పంచి పెట్టిట్టారు మగవారికి టవల్సేస్వీట్స్, ఆడవాళ్ళకు చీరలు స్వీట్స్ సుమారు 400 మందికి పైగా పంపిణీ చేశారు .కాజులూరు మండల పరిధిలో అయితపూడి, తిప్పరాజుపాలెం, దుగ్గుమారు, తనుమళ్ళ గ్రామాల నుండి వందలాదిగా తరలివచ్చి ఈ బట్టలు స్వీట్లు తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో కొల్లు వెంకటేశ్వరరావు, ఆయన భార్య వరలక్ష్మి, వెంకట సత్య రవితేజ, శృతి, వేద, వెంకట చైతన్య కృష్ణ,, మణికుమారి, పంపన వెంకటేశ్వరరావు, సూరిశెట్టి రామ స్వామి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గోన్నారు. దీంతో ఈ కార్యక్రమానికి హాజరైన పలువురి సందర్భంగా వెంకటేశ్వరరావుని అభినందించి కృతజ్ఞతలు తెలియజేశారు.

## యువత అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

**ప్రజభూమి, వి.ఆర్.పురం**



యువత విద్యలో, క్రీడల్లో రాణించాలని, దేశానికి వెన్నెముకగా ఉండాలని, ఆదివాసీ యువత అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, చింతూరు ఆయుర్వేద వైద్యులు జె.కె.సి.ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ అభిప్రాయం వ్యక్తం చేశారు. గురువారం చింతూరు మండలం కుమ్మూరు గ్రామంలో సంక్రాంతి సంబరాల నేపథ్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన వివిధ రకాల క్రీడల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేసేందుకు ముఖ్యఅతిథిగా జమాల్ ఖాన్ హాజరయ్యారు. ముగ్గుల పోటీ, వాలీబాల్, కుర్చీలాట, డాన్స్ పోటీలలో విజేతలైన వారికి ప్రముఖ ఆయూర్వేద వైద్యులు జమాల్ ఖాన్, గ్రామ పెద్దల చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా జమాల్ ఖాన్, యువతను ఉద్దేశించే మాట్లాడుతూ ఆదివాసీ యువత అన్నీ రంగాల్లో రాణించాలని, సూచించారు. విద్య, వెనుకబాటు తనం అమాయకత్వం వంటి అంధకారం నుండి బయటకు రావాలని సాంకేతిక రంగంలో వృత్తి నైపుణ్యంలో యువత దూసుకుపోవాలన్నారు. స్థానిక సమస్యలపై కుమ్మూరు, మామిళ్ల గూడెం, ప్రజలు తమదృష్టికి తీసుకువచ్చారని, జె.కే.సి. ట్రస్ట్ ద్వారా ఆసమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. రచ్చబండ, అంగన్వాడి సెంటర్ కోసం గ్రామస్తులు కోరగా వాటిని కూడా ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. మండల స్థాయి నుండి జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి వరకు ఆదివాసీ యువత ఆటల్లో ఉన్నత స్థాయికి వెళ్లాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. అనంతరం గ్రామస్తులు ఉపాధ్యాయులు జమాల్ ఖాన్ ను శాలువాల్తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, శ్యామల బుచ్చయ్య, పిసా సంఘం అధ్యక్షులు, ఉపాధ్యాయులు సోడే సి నారాయణ, భద్రయ్య, నాయకులు అనిగి చంద్రయ్య, ముత్యాల శ్రీరామ్, పి . సాల్మన్ రాజు, కుర్సం వెంకన్న బాబు తదితరులు పాల్గొన్నారు.

## అనాధ శవానికి దహన సంస్కారాలు

**సేవ రత్న బిరుదుకు సార్థకత చేకూరుస్తున్నారని పలువురి ప్రశంసలు**
**ప్రజాభూమి, జగ్గంపేట**



స్థానిక సంత మార్కెట్ గుర్తు తెలియని వ్యక్తి అనారోగ్యంతో మరణించడంతో విషయం తెలుసుకున్న కాకినాడ జిల్లా భారతీయ ధర్మ పరిషత్ అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి తన సొంత ఖర్చులతో దహన సంస్కారాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిన వారు మరణించక తప్పదని మరణించిన ప్రతి వ్యక్తి ఆ పరమాత్మని సన్నిధికి చేరుకుంటామని అన్నారు. జగ్గంపేట సంత మార్కెట్లో గుర్తు తెలియని వ్యక్తి మరణించారని తెలియడంతో పార్థివ దేహానికి పూలమాలతో నివాళులర్పించి వారి ఆత్మ శాంతి చేకూరాలని హిందూ శాస్త్ర ప్రకారం దహన సంస్కారాలు నిర్వహించామని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ధర్మాన్ని కాపాడండి ఆ ధర్మమే మిమ్మల్ని కాపాడుతుంది అనే నినాదంతో సనాతన ధర్మం కోసం భారతీయ ధర్మ పరిషత్ పనిచేస్తుందని మెట్ట ప్రాంతంలో ఎక్కడైనా అనాధలు చనిపోతే వారి దాహన సంస్కారాలు మా సొంత ఖర్చులతో నిర్వహిస్తామని అన్నారు. గత ఏడు సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ సేవా రత్న బిరుదు అందుకున్న ఆయన ఆ బిరుదుకు సార్ధకత చేకూరుస్తూ అనేక రకాల సేవలందిస్తున్న నాగేంద్ర చౌదరిని పలువురు ప్రసంశించి అభినందిస్తున్నారు.

## గుర్తుతెలియని మృతదేహం లభ్యం

**ప్రజాభూమి,రామచంద్రపురం**



రామచంద్రపురం పోలీస్ స్టేషన్ పరిధిలో సుమారు 35 నుండి 40 సంవత్సరముల మధ్య వయస్సు గల పురుషుని మృతదేహం లభ్యం మైనట్లు ఎస్సై నాగేశ్వరరావు తెలియజేశారు.ఈమేరకు గురువారం నీలం రంగు షర్టు నలుపు రంగు ఫాంట్ సుమారు 5.1 అడుగుల ఎత్తుగల పురుషుని మృతదేహాన్ని ముచ్చుమిల్లిలో కొంపలు మధ్యగల కాలవలో కనుగొన్నట్లు తెలిపారు . ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నాగేశ్వరరావు తెలిపారు.

## సత్తెమ్మ తల్లి శక్తిపీఠం అధిపతి సత్తిబాబు శర్మను కలిసిన తుమ్మలపల్లి రమేష్

**ప్రజాభూమి జగ్గంపేట**



కాకినాడ జిల్లా పెద్దాపురంలో ఉన్న శ్రీ సత్తమతల్లి శక్తిపీఠం అధిపతి సత్తిబాబు శర్మ గారి ఆధ్వర్యంలో జరిగిన 51వ సత్తమ్మ తల్లి జాతర మహోత్సవాల కార్యక్రమంలో పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన్నరాజప్ప గారితో కలిసి పాల్గొన్న జగ్గంపేట జనసేన ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్. ఈ సందర్భంగా ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం వేద పండితులు మరియు శ్రీ సత్తెమ్మ తల్లి శక్తి పీఠం అధిపతి సత్తిబాబు గారు ఎమ్మెల్యే చినరాజప్ప గారికి తుమ్మలపల్లి రమేష్ గారికి ఆశీస్సులు అందజేసి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సూరిబాబు రాజు గారు పాల్గొన్నారు

## శ్రీ కుక్కుటేశ్వర స్వామి దేవస్థానం వారికి 50 వేలు ఇచ్చిన ముమ్మిడి రామకృష్ణ దంపతులు

**ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం**



కాకినాడ జిల్లా పిఠాపురం పట్ట ణంలో పాత గయ క్షేత్రంశ్రీ కుక్కటేశ్వర దేవస్థా నం కి కాకినాడ వాస్తవ్యులు దేవదాయ శాఖ విశ్రాంత ఆర్.జె.సి. శ్రీ ముమ్మిడి రామకృష్ణ, శ్రీమతి లక్ష్మి శారదాంబ దంపతులు, శ్రీ కుక్కుటేశ్వర స్వామి వారి దేవస్థానం నిత్యన్నదానం ట్రస్ట్ కు యాభై వేల రూపాయలు రూ 50,000/-లు శాశ్వత అన్నదాన పథకమునకు విరాళం ఇచ్చి ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 15 తేదీన రోజున కీ.శే. శ్రీ దేవిశెట్టి బ్రహ్మరాజు నక్షత్రమ్మ గారు పేరు మీద అన్నదానం జరిపించవలసిందిగా కోరి అన్నారు. వారికి అన్నదాన పథకం బాండ్ అందజేసి శ్రీ స్వామివారి చిత్రపటం మరియు ప్రసాదాలను దేవస్థాన సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి శ్రీ కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ మరియు ఆలయ సిబ్బంది కి అందజేయడమైనది.

## మెగా రక్తదానంలో పాల్గొనండి. ప్రాణదాతలు కండి.

**మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆహ్వానం**
**ప్రజాభూమి,రామచంద్రపురం**



విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి , తెలుగు జాతి ముద్దుబిడ్డ, దివంగత నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా ఈనెల 18న ఉదయం 9 గంటలకు రామచంద్రపురం రత్నంపేటలోని లయన్స్ కల్యాణ మండపంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసియున్నారు. ఈ రక్త దాన శిబిరంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఉత్సాహవంతులైన యువకులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేసి, ప్రాణదాతలు కావాలని మంత్రి సుభాష్ పిలుపునిచ్చారు.

## నిత్యాన్నదానానికి 1లక్షా,116 విరాళం

**ప్రజాభూమి , రామచంద్రపురం.**



దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న ప్రసిద్ధి ఆధ్యాత్మిక, తీర్థస్థలి ద్రాక్షారామంలో వేంచేసియున్న మాణిక్యాంబ సమేత శ్రీభీమేశ్వర స్వామి ఆలయంలో భక్తులకు నిత్యాన్నదానాని తెలంగాణ రాష్ట్రానికి చెందిన హైదరాబాద్ నివాసి, దాత పుప్పాల అజయ్ కుమార్ 1,00116 రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ మేరకు అలయ సూపరెంటెంట్ సూరపురెడ్డి వెంకన్నబాబుకి దాత అజయ్ కుమార్ చెక్కు రూపంలో విరాళాన్ని అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మట్టా మణికంఠ, శ్రీవేణుగోపాల్, సినినటులు రాంజీ,జగన్, ముళీకృష్ణమ్, రాజు, లయన్స్ క్లబ్ బంజారా సబ్యులు సంజయ్ కుమార్,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి లో ఘోర రోడ్డు ప్రమాదం ...

**గోపాల చెరువువద్ద అదుపుతప్పి కాలువలో బోల్తా కొట్టిన టెంపో ట్రావెల్స్...**

**ఇద్దరు మృతి పలువురకు తీవ్ర గాయాలు..**

**క్షతగాత్రులను ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు..**

**సంఘటన స్థలానికి చేరుకున్న ప్రతిపాడు పోలీసులు...**

**క్షతగాత్రులను ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ..**

**క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్య సిబ్బందిని కోరిన ఎమ్మెల్యే సత్య ప్రభ..**

**బాధితు కుటుంబాలతో, బాధితులతో మాట్లాడి ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే....**

**ప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్య ప్రభ**

**ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు**



కాకినాడ నుండి ప్రత్తిపాడు నియోజకవర్గంలోని దారపల్లి జలపాతం చూడడానికి వెళుతూ ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి గోపాల్ చెరువు వద్ద అదుపుతప్పి కాలువలో బోల్తా కొట్టిన టెంపుల్ ట్రావెల్స్ కారు ఘోర ప్రమాదం జరిగింది. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కాకినాడ నుండి ప్రత్తిపాడు మండలం దారపల్లి వాటర్ ఫాల్స్ చూసేందుకు వెళుతున్న ఘోర ప్రమాదానికి గురైందన్నారు. ఈ ప్రమాదం లో ఇరువురు అక్కడికక్కడ చనిపోగా మార్గం మధ్యలో మరొకరు చనిపోయారు. మిగతా క్షతగాత్రులను ప్రత్తిపాడు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రమాదం సంభవించిన వెంటనే విషయం తెలుసుకున్న ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ ప్రభుత్వ ఆసుపత్రి కి చేరుకొని క్షతగాత్రులను పలకరించారు. ప్రభుత్వంక్షతగాత్రులకు అండగా ఉంటామని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మీడియాతో మాట్లాడుతూ కాకినాడ నుండి ప్రత్తిపాడు నియోజకవర్గంలో పర్యాటక ప్రాంతమైన దారపల్లి జలపాతం చూడ్డానికి వెళుతూ ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోవడం, మరికొందరు తీవ్ర గాయాల పాలవడం చాలా బాధాకరమైన విషయమ అన్నారు.. ఇలాంటి ఘటన



జరగకుండా ఉండి ఉంటే బాగుండేది అని,రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం , తీవ్ర గాయాలు పాలై ఆసుపత్రి పాలు అవ్వడం అనేది అత్యంత బాధాకరం విషయం అన్నారు. మృతుల కుటుంబాలకు, మరియు బాధితుల కుటుంబాలకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం తెలిపారు. క్షతగాత్రులను ఆమె పరామర్శించడం, వారికి ధైర్యం చెప్పడం జరిగింది. వారి కుటుంబాలకు, క్షతగాత్రులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది అని అన్నారు. క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం పట్టణ ఆస్పత్రికి తరలించాలని వైద్యులను కోరడం జరిగింది. గాయల పాలైన వారందరికీ కూడా మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు ఆదేశాలు జారీ చేసారు .ఇలాంటి కష్టకాలంలో బాధితి కుటుంబాలకు, క్షతగాత్రులకు అందరూ అండగా ఉండాలి అని ప్రమాదం జరగడానికి కారకు ఎవరైనా కారణాలు ఏవైనా తీవ్ర నష్టం జరిగింది అన్నారు. ఇలాంటి ప్రమాదాలు భవిష్యత్తులో జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని.. అవసరమైన ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది అన్నారు.ద

# ఓం ఫౌండేషన్ వాలంటీర్స్ యొక్క సేవలు అద్భుతం

**ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ**



స్థానిక సూర్యనారాయణపురంలో ఒక అనాధ స్త్రీ అకాల మరణం చెందగా ఆవిడ పార్ధవ దేహానికి ఓం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఓం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మందపాటి ఉదయభాస్కర్ సూచనల మేరకు వాలంటీర్లు గురువారం అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓం ఫౌండేషన్ వ్యవస్థాపకలు మందపాటి ఉదయభాస్కర్ మాట్లాడుతూ మా ఫౌండేషన్ ద్వారా గత నాలుగు రోజులుగా పండగలు జరుగుతున్న ఎవరికి ఇబ్బంది రాకుండా సేవా కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగాలని ఉద్దేశంతో గత నాలుగు రోజులుగా వాలంటీర్లు బ్లడ్ డొనేషన్, ఈ అంతిమ కార్యక్రమాలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లోని పాల్గొన మా వాలంటీర్లను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్ అశోక్ స్నేహితులు గోపాల్ మిత్రబృందం పాల్గొనడం జరిగినది వారికి వారికి నా ప్రత్యేక కృతజ్ఞతలు అని తెలిపారు.

# ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్ నిర్వహణకు గొప్ప శుభ తరుణం

**కాకినాడ జిల్లా కలెక్టర్ సన్మోహన్ సగిలి**

**ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ**

కాకినాడ ప్రాతినిధ్యం వహించడం గొప్ప శుభ పరిణామం అని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్ కాకినాడ జిల్లాలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ చేసిన ప్రతిపాదన మేరకు సెంట్రల్ సివిల్ సర్వీసెస్ బోర్డ్ కాకినాడ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆస్ట్రో టర్ఫ్ హాకీ ఫీల్డ్ నందు నిర్వహించేందుకు అంగీకరించడంతో కోకనాడ కోస్టల్ స్పోర్ట్స్ క్లబ్, ట్రస్ట్ ఫౌండర్, ఆదాయ పన్ను అధికారి రవిచంద్ర..జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అభివృద్ధి అధికారి బి.శ్రీనివాస్ కుమార్ తో కలిసి గురువారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్ కాకినాడలో



నిర్వహించేందుకు చేసిన కృషికి గాను ఆయన ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటిసారిగా ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్ కాకినాడ వేదికగా జరగడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ టోర్నమెంట్ రానున్న ఫిబ్రవరి నెల 15 నుంచి 28 వరకు కాకినాడ క్రీడా ప్రాధికార సంస్థ మైదానం ఆస్ట్రో టర్ఫ్ హాకీ ఫీల్డ్ లో జరుగుతుందన్నారు. కోకనడ కోస్టల్ స్పోర్ట్స్ క్లబ్, జిల్లా హాకీ అసోసియేషన్, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో సక్రమంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. ఇటువంటి మెగా టోర్నమెంట్ కాకినాడ జిల్లా ప్రాతినిధ్యం వహించడం ద్వారా జిల్లాలోని క్రీడాకారులకు ఎంతో ప్రోత్సాహకరంగా ఉంటుందని ఆయన తెలిపారు. భవిష్యత్తులో కాకినాడలో అంతర్జాతీయ టోర్నమెంట్లు నిర్వహించేందుకు అన్ని విధాల కృషి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.

# రహదారి భద్రతా నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చు



**జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్**

**ప్రజా భూమి ప్రతినిధి అమలాపురం**

వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. కోనసీ మ జిల్లాలో ఈ నెల 16 నుంచి ఫిబ్రవరి 15 వ తేదీ వరకు జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న 36వ జాతీయ రహదారి భద్రతా మాసో త్సవాలు -2025 గోడ పత్రికను ఆయన గురువారం స్థా నిక కలెక్టరేట్లో ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవింగ్ను వ్యక్తిగత అనుభవంగా కాకుండా సామాజిక బాధ్యతగా గుర్తించాలన్నారు. వాహనాలు కండీషన్లో ఉండకపోవడం, అతి వేగం, డ్రైవర్ల నిర్లక్ష్యం, అవగాహన లోపంతో రోడ్డు ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయన్నారు. ప్రతి ఏటా నమోదయ్యే మరణాల్లో 40శాతం రోడ్డు ప్రమాదాలేనన్నా రు. వాహనదారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎంతో మం ది జీవితాలు ప్రమాదంలో పడుతుండగా వాటిలో రోడ్డు ట్రాఫిక్ ప్రమాదాలు నివారణ కొరకు రహదారి భద్రతపై విస్తృత అవగా హన పెంపొందించాలని అధికారులను ఆదేశించారు రహదారి భద్రతా, రోడ్డు భద్రత అనేది సామాజిక సమస్యగా కొనసాగుతోందని ఇది ప్రపంచవ్యాప్తంగా మరణాలకు, ప్రధాన కారణమని రోడ్డు ప్రమాదాలు రాష్ట్రంలో మరణాలకు ప్రధాన కారణమని గుర్తించిన ప్రభుత్వ రోడ్డు రవాణా శాఖ భద్రత మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి ప్రాణనష్టాలను తగ్గిం చడానికి పలు కార్యక్రమాలను చేపడుతోంద న్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల నేప థ్యంలో వివిధ రూపాల్లో వాహనదారులకు అవ గాహన కల్పించాలని ఆయన సూచించారు జాతీయ రహదారి భద్రత మాసో త్సవాలను జయ ప్రదం చేయాలని, సుప్రీం కోర్టు సూచనలు మరియు మోటార్ వాహన చట్ట ప్రకారం ద్విచక్ర వాహన దారుడు, వెనుక కూర్చున్న వ్యక్తి హెల్మెట్ తప్పకుండా ధరించాలన్నారు. రహదారి ప్రమాదాల్లో కాపా డుకునేందుకు హెల్మెంట్ ధరించి ప్రాణాలను కాపా డుకొని కుటుంబాలను రక్షించుకోవాలన్నారు. బాధితులు ఎక్కువ శాతం హెల్మెట్ ధరించని వారే నన్నారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో ట్రాఫిక్ నిబంధనలతో పాటు తల్లిదండ్రులు కూడా సామాజిక బాధ్యత వహించాలన్నారు పలు అవగాహన కార్యక్రమా లతో ప్రజల్లో ముఖ్యంగా యువతలో మరింత అవగాహన పెంపొందించాలన్నారు జిల్లా రవాణా అధికారి డి శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యంగా రోడ్డు ప్రమాదాల నివార ణలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధించిన ప్రభుత్వ సూచనలపై ప్రజలు అవ గాహన కలిగి ఉండాలన్నారు. రోజూ ఉదయం సంతోషంగా ఇంటి నుండి బయటకు వచ్చిన వ్యక్తి, వారి విధులు ముగించుకుని సాయంత్రం తిరిగి అదే సంతోషంతో సురక్షితంగా ఇంటికి చేరు కోవాలన్నారు. సంపాదన పరుడు ఒక రహదారి ప్రమాదంలో మరణించి నట్లయితే ఆ కుటుంబం ఆర్థికంగా చిన్నాభిన్నమై నానా అవస్థలు పడవలసి వస్తుందన్నారు. ప్రతిఒక్కరు కూడా రహదారి నియమాలపై కనీస అవగాహన పెంచు కోవాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చోటు చేసుకునే అనర్థాలు, ప్రమా దాలు, ప్రాణ నష్టం. తద్వారా కుటుం బంలో వ్యక్తులను కోల్పోతే ఎదురయ్యే పరిస్థి తులను తల్లిదండ్రులు తమ పిల్లలకు తెలియజేయాల న్నారు. పిల్లల్లో సామాజిక విలువలను నేర్పించినపుడే ప్రాణం విలువ తెలియడంతో పాటు క్రమ శిక్షణ అలవ డుతుందన్నారు. రోడ్ల భద్రతా మాసోత్సవాల్లో భాగంగా వాహన యజ మానులు, వాహన డ్రైవర్లు, ప్రజలు. విద్యార్థులకు రహదారి భద్రత, రోడ్ సేఫ్టీ మొదలగు విషయాలపై వివిధ కార్యక్రమాల ద్వారా అవగా హన కల్పించాలన్నారు ప్రజా రవాణా వ్యవస్థలో డ్రైవర్లు మితిమీరిన వేగంతో, నిర్ల క్ష్యంతో వాహనాలు నడపడం ఎంత ప్రమాదక రమో వివరించాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం దుర్గారావు దొర, మున్సిపల్ కమిషనర్ రాజు మోటార్ వాహనాల తనిఖీ అధికారులు రవికుమార్, జ్యోతి సురేష్, కాశీ విశ్వేశ్వరరావు, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

# మన గ్యాస్ మనకే దక్కాలని ఫిబ్రవరి 1 న కాకినాడలో సదస్సు

**అప్పుల్లో కూరుకుపోయిన రాష్ట్రన్ని ఆదుకోవాలంటే గ్యాస్ వాటా కోసము అందరం ఉద్యమించాలి**

**సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు**

**ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ**




రైతు సంఘము రాష్ట్ర ఉపాధ్యక్షులు దేగ ప్రభాకర్ , వివిధ రంగాల ప్రముఖులు హాజరయ్యారు. కాకినాడ సముద్ర తీరంలో ఏర్పడిన చమురు గ్యాస్ నిక్షేపలు మన గ్యాస్ మన రాష్ట్రానకే దక్కాలని అప్పుల్లో వున్నా రాష్ట్రం అభివృద్ధి సాధించండానకి గ్యాస్ వాటా కోసం అన్ని రాజకీయ పార్టీలు వివిధ ప్రజాసంఘాలు ఏకమై సాధించలని దీని కోసము పీబ్రవరి 1 న కాకినాడ లో సదస్సు ఏర్పాటు చేస్తున్నామని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు పిలుపు నిచ్చారు. గురువారము ఉదయం స్థానిక పి ఆర్ భవన్ లో సిపిఐ పాత్రికేయుల సమావేశము సమావేశము ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్బంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు మాట్లాడుతూ కాకినాడ కు 30 కిలోమీటర్ల దూరాన సముద్ర గర్భంనుండి 2024, జనవరి 7న ముడి చమురు ఉత్పత్తి ప్రారంభమయింది. క్రిష్ణా గోదావరి బేసిన్ లో గ్యాస్ తోపాటుగా చమురు ఉత్పత్తి విలువ కొన్ని లక్షల కోట్లకు మించి ఉంటుందిని ఆంధ్ర తీరంలోవున్న చమురు నిక్షేపాలు దేశ ఆర్ధిక వ్యవస్థ స్వరూపాన్నే మార్చబోతున్నాయి.ని మధు అన్నారు మన తీర ప్రాంతంలో చమురు ఉత్పత్తి ఆంధ్ర ప్రజల ఆర్థికాభివృద్ధి కి చాలా కీలకమైనదన్న విషయం అందరకు తెలిసిందేనని అన్నారు. ప్రపంచంలో ఏప్రాంతంలో నైనా స్దానికంగా లభ్యమయ్యే సహజవనరులను ఉపయోగించుకునే హక్కు ఆప్రాంతానికే వుంటుందనేది సహజ న్యాయ సూత్రం. సహజవనరులు ఏ రాష్ట్రంలో వుంటే ఆ రాష్ట్రానికి ఉత్పత్తిలో 50 శాతం కేటాయించాలని 12 వ ఫైనాన్స్ కమిషన్ కూడా చెప్పిందిని మధు అన్నారు . మన అవసరాలు తీర్చకుండానే 1500 కి.మీ. దూరానవున్న గుజరాత్, మహారాష్ట్ర కు మన తీరం నుండి గ్యాస్ ను అక్రమంగా తరలిస్తూ ఆంద్ర ప్రజలకు అన్యాయం చేస్తున్నారు. ఆంధ్ర ప్రాంతానికి న్యాయమైన గ్యాస్ కేటాయింపుల కోసం , న్యాయమైన ధర కోసం, న్యాయమైన 50 శాతం లాభం వాటా కోసం వామపక్షాలు, ప్రజాసంఘాలు, ప్రజాస్వామిక వాదులు, ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా తీవ్రంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు ఆంధ్రప్రదేశ్ శాసనసభ, శాసనమండలి ఏకగ్రీవ తీర్మానాలు చేశాయి. అయినా గ్యాస్ కేటాయింపులు, ఆదాయం లో సగం పొందలేకపోయాం అన్నారు. 1 న జరగ తలపెట్టిన సదస్సు ను ఉపాధ్యాయలు విద్యార్థులు కార్మికులు రైతులు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని మధు పిలుపునిచ్చారు. ఇంకా ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కె బోడకొండ, సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్, సీపీఐ జిల్లా నాయకులు శాఖ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# ఛాంపియన్ పోటీల పై కలెక్టర్ జాయింట్ కలెక్టర్ ఏర్పాట్లు పరిశీలన

ప్రజా భూమి ప్రతినిధి పెద్దాపురం

పెద్దాపురం శ్రీ ప్రకాష్ సీనార్జి పాఠశాలలో ఈ నెల 17 జనవరి నుండి 21 వరకు జరుగనున్న



13వ నేషనల్ స్కూల్స్ చెస్ ఛాంపియన్‌షిప్ -2025 సందర్భంగా గురువారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, రెవెన్యూ, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ, పోలీస్ అధికారులతో కలిసి ఏర్పాట్లును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ శ్రీ ప్రకాష్ సీనార్జి పాఠశాలలో ఇండోర్ స్టేడియం, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థులకు కల్పించనున్న భోజనం, వసతి, మరుగుదొడ్లు, ప్రాక్టీస్ గదులు తదితరాలను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ ఈ నెల 17 నుంచి ఐదు రోజులు పాటు పెద్దాపురం శ్రీ ప్రకాష్ స్కూల్లో జాతీయ పాఠశాల చెస్ ఛాంపియన్ షిప్ -2025 జరగనున్నదన్నారు. ఈ చెస్ ఛాంపియన్ లో దేశవ్యాప్తంగా 28 రాష్ట్రాలకు చెందిన 1,239 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనున్నారని ఆయన తెలిపారు. చెస్ ఆర్బిటర్స్, వాలంటీర్స్ 200 మంది, క్రీడాకారుల యొక్క తల్లిదండ్రులు, సహాయకులు సుమారుగా 800 మంది ఉంటారన్నారు. జాతీయ పాఠశాల చెస్ ఛాంపియన్ షిప్ -2025 లో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు పడకుండా తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దాపురం మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజా, ఆర్డీవో కె.శ్రీరమణి, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ కుమార్, చెస్ ఛాంపియన్ షిప్ చైర్మన్, శ్రీ ప్రకాష్ సీనార్జీ డైరెక్టర్ విజయ్ ప్రకాష్, చెన్నై చీఫ్ ఆర్బిటర్ పాల్ ఆరోగ్యరాజ్, పెద్దాపురం చెస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కెవివి శర్మ, కార్యదర్శి సురేష్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారులు భద్రత మాసోత్సవాలు

**జనవరి 16 నుంచి ఫిబ్రవరి 15 వరకు**


**– జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు**

**ప్రజాభూమి ప్రతినిధి రాజమహేంద్రవరం**



రహదారులపై ప్రయాణం చేసే క్రమంలో భద్రతకు ప్రాధాన్యతా ఇవ్వాలని, ఆమేరకు రవాణా వ్యవస్థ లో ఉన్న అందరికి అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు పేర్కొన్నారు. గురువారం ఉదయం జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో "జాతీయ రహదారులు భద్రత మాసోత్సవాలు – 2025" గొడప్రతులని జిల్లా రవాణా అధికారి ఆర్ సురేష్ తదితరులతో కలిసి జెసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు మాట్లాడుతూ, రహదారులపై ప్రయాణం చేసే ప్రతీఒక్కరికీ రహదారుల భద్రత పై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడం ద్వారా చైతన్యం తీసుకుని రావాలని సూచించారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు నేపథ్యంలో తూర్పు గోదావరి జిల్లాలో జనవరి 16 వ తేదీ నుంచి ఫిబ్రవరి 15 వరకు భధ్రత పై ప్రజల్లో అవగాహన కల్పించడం జరుగుతోందన్నారు. ముఖ్యంగా వాహనాలు నడిపే వారికీ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం చేపట్టాలని ఆదేశించారు. ఆటో డ్రైవర్లు కు ట్రాఫిక్ నియమావళి , జాతీయ రహదారులు పై వాహనాలు నడిపే క్రమంలో తీసుకోవలసిన జాగ్రత్తలు పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం చేపట్టాలని ఆదేశించారు. జిల్లా రవాణ అధికారి ఆర్. సురేష్ వివరాలు తెలియ చేస్తూ, చోదకులకు, యువతకు , ఆటో డ్రైవర్లు కు ట్రాఫిక్ నియమావళి పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 18 మండలాల్లో, 3 నగర పాలక / పురపాలక సంఘాల సంస్థ పరిధిలో ప్రజా ప్రతినిధులు, ప్రజల భాగస్వామ్యం తో నెల రోజుల పాటు జాతీయ రహదారులు భద్రత మాసోత్సవాలను జనవరి 16 నుంచి ఫిబ్రవరి 15 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందుకు అనుగుణంగా రూట్ మ్యాప్ సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. చోధకులకి అవగాహన కల్పించడం, ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆటో డ్రైవర్లు, భారీ వాహనాలను నడిపే వారికీ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి ఆర్.సురేష్, మోటారు వాహనాల ఇన్‌స్పెక్టర్లు సీహెచ్..సంపత కుమార్, జిడి రామనారాయణ, ఎం.రవి కుమార్ , అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్లు శ్రీమతి చహిత్య సుమ, సాయి , కానిస్టేబుల్స్ అండ్ హోమ్ గార్డులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి ఆర్. సురేష్, మోటారు వాహనాల ఇన్‌స్పెక్టర్లు సంపత కుమార్, జిడి రామనారాయణ, ఎం.రవి కుమార్ మరియు అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్లు శ్రీమతి చైతన్య త్య సుమ,సాయి, కానిస్టేబుల్స్ అండ్ హోమ్ గార్డులు పాల్గొంటున్నారు.

# ఆర్టీసీ భద్రతా మాసోత్సవాలు ప్రారంభం



**ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ**

రాష్ట్రవ్యాప్తంగా ఏపీఎస్ఆర్టీసీ సంస్థలో జరుగుతున్న రోడ్డు భద్రతా మాసోత్సవాల ప్రారంభ కార్యక్రమం గురువారం కాకినాడ డిపోలో జరిగింది. కాకినాడ డిపో మేనేజర్ ఎంయువి మనోహర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎం హరినాథ్ రెడ్డి హాజరయ్యారు. డిపో మేనేజర్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు డ్రైవర్లు బస్సులు నడుపుతున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రమాదములను అరికట్టకు కావలసిన నైపుణ్యములను వివరించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ డిపో అసిస్టెంట్ మేనేజర్ టి బాలకృష్ణ, పీఆర్వో సిహెచ్ వెంకటరాజు అధిక సంఖ్యలో సిబ్బంది పాల్గొన్నారు. నెలరోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా జరుగు కార్యక్రమం షెడ్యూల్ను కాకినాడ జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం శ్రీనివాసరావు విడుదల చేశారు. జనవరి– 16 ప్రారంభ వేడుక,జనవరి 17–21 బస్సులు కండిషన్ మెరుగుపరుచుట,జనవరి 22 –23 ప్రమాద రహిత డ్రైవర్లకు సేఫ్టీ అలవెన్స్ ఇచ్చుట,జనవరి– 24 డ్రైవర్స్ డేగా జరుపుకొనుట,జనవరి 25–28 రోడ్డు భద్రతపై డ్రైవర్లకు శిక్షణ ఇచ్చుట,జనవరి –29 నుండి ఫిబ్రవరి –4 వరకు డ్రైవర్లకు వైద్య పరీక్షలు,ఫిబ్రవరి 5–6 ప్రమాదములు చేసిన డ్రైవర్లకు కుటుంబంతోపాటు కౌన్సిలింగ్,ఫిబ్రవరి 7 – 10 రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కలిగించుట,ఫిబ్రవరి 11 –12 బ్లడ్ డొనేషన్ క్యాంప్,ఫిబ్రవరి 13 –14 రోడ్ సేఫ్టీపై ఆడిట్,ఫిబ్రవరి –15 ముగింపు వేడుక, ఉత్తమ డ్రైవర్లకు బహుమతి ప్రధాన ఉత్సవాలు నిర్వహించనున్నారు.

# చిత్తశుద్ధితో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు నిర్వహించాలి



**– జిల్లాలో ఈ నెల 16 నుంచి ఫిబ్రవరి 15వతేదీ వరకు జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల యాక్టివిటీలు చేపట్టాలి**
**– జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి.**
**ప్రజాభూమి బ్యూరో, అనంతపురము**

జిల్లాలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను పకడ్బందీగా చిత్తశుద్ధితో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి. ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. అనంతరం జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు–2025 పోస్టర్లను, కరపత్రాలను జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు చాలా ముఖ్యమైనవన్నారు. ప్రమాదాల వల్ల ఒక ప్రాణాన్ని పోగొట్టుకున్నా తిరిగిరాని పరిస్థితి ఉందని, ఇతరుల పొరపాటు వల్ల ప్రాణాలు కోల్పోవచ్చని, దేశంలో జనాభా ఎక్కువ అని, ఉన్న మౌలిక సదుపాయాల్లోనే ఎలా భద్రతగా ఉండవచ్చు అనేదానిపై అందరికీ విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. రహదారి భద్రత కార్యక్రమాలు ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా చేపట్టాలన్నారు. జిల్లాలో జనవరి 16వ తేదీ నుంచి ఫిబ్రవరి 15వతేదీ వరకు జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల యాక్టివిటీలు చేపట్టాలన్నారు. ఈ నెల 17వ తేదీన రహదారి భద్రతపై అవగాహన కల్పించేందుకు స్వచ్ఛంద సంస్థలు, డ్రైవింగ్ స్కూల్ ఇన్స్ట్రక్టర్స్, రిటైర్డ్ ఏపీఎస్ఆర్టీసీ సిబ్బందిలతో వాలంటీర్లను గుర్తించి వారికి శిక్షణ ఇవ్వాలన్నారు. ఈ నెల 18 నుంచి 21వ తేదీ వరకు మద్యం సేవించి వాహనం నడపడం, అధిక వేగంతో నడిపే వాహనాలను స్పీడ్ గన్ తో గుర్తించడం, హెల్మెట్ లేకుండా, సీట్ బెల్ట్ లేకుండా వాహనం నడపడం, సెల్ ఫోన్ డ్రైవింగ్, తదితర యాక్టివిటీలను చేపట్టాలన్నారు. ఈ నెల 22 నుంచి 23వ తేదీ వరకు జిల్లాలో జాతీయ, రాష్ట్ర



రహదారులలో గుర్తించిన బ్లాక్ స్పాట్లలో జాయింట్ ఇన్స్పెక్షన్ చేయడం చేసి అక్కడ తగిన భద్రతా చర్యలు చేపట్టడం చేయాలన్నారు. అనంతపురం కార్పొరేషన్ పరిధిలో కూడా బ్లాక్ స్పాట్లలో పరిశీలన చేయాలన్నారు. ఈనెల 24వ తేదీన డ్రైవర్లకు హెల్త్ చెకప్ చేయించడం, 25వ తేదీన పలు ఆక్టివిటీలు చేపట్టడం, 26, 27వ తేదీలలో ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేసి వాకథాన్ లు నిర్వహించడం, 30, 31వ తేదీలలో బైక్ ర్యాలీలు నిర్వహించడం లాంటి యాక్టివిటీలు చేపట్టాలన్నారు. ఇలా వచ్చే నెల 15వ తేదీ వరకు రహదారి భద్రత మాసోత్సవాలలో పలు యాక్టివిటీలను నిర్వహించి ప్రమాదాలను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని, ఇందుకు అధికారులంతా చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, అడిషనల్ ఎస్పీ డి.వి.రమణమూర్తి, డిటిసి వీర్రాజు, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డా. కిరణ్ కుమార్ రెడ్డి, ఎన్.హెచ్.ఏ.ఐ పిడి తరుణ్ కుమార్, ఆర్టీవోలు సురేష్ నాయుడు, రమేష్, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాసులు, సునీత, రాజగోపాల్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు కేఎల్ఎన్ ప్రసాద్, శ్రీనివాసులు, రఘునాథ్, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ వర్ధంతికి భారీ ఏర్పాట్లు

**ఆర్ట్స్ కళాశాల సర్కిల్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఏర్పాట్లు**
**పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు సన్నాహాలు**
**ప్రజాభూమి, అనంతపురము**



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) వర్ధంతిని నగరంలో ఘనంగా నిర్మించేందుకు పార్టీ జిల్లా నేతలు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. స్థానిక అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని భారీగా నిర్వహించేలా ఏర్పాట్లు సాగుతున్నాయి. ఈ నెల 18న ఎన్టీఆర్ వర్ధంతి నేపథ్యంలో స్థానిక ఆర్ట్స్ కళాశాల ఎదురుగా ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి సరిపూటి రమణ, పద్మశాలి ఫెడరేషన్ డైరెక్టర్



పోతుల నరసింహులు, రజక కార్పొరేషన్ డైరెక్టర్ చాకలి పరమేష్, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కడియాల కొండన్న, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, ఇతర నాయకులు ఈ ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్టీఆర్ విగ్రహాన్ని పరిశీలించి, అక్కడ రంగులు వేయించారు. అలంకరణ చేసేందుకు అన్నీ చర్యలూ సిద్ధం చేశారు. మరోవైపు ఎన్టీఆర్ వర్ధంతి రోజున సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు కూడా సన్నాహాలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు నారాయణస్వామి యాదవ్, మణికంఠ బాబు, తేఎన్టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మోహన్ కుమార్, టిడిపి నాయకులు ఆదినారాయణ, తాటి మధు, మున్వర్, పూల భాష, సిరిసాల రాంబాబు, చెక్క నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# హార్వర్డ్ వరల్డ్ రికార్డ్స్ కెక్కిన పక్షుల రక్షణకు మానవ గూళ్ళ ఏర్పాటు

**1.40 లక్షల వ్యయంతో తీసుకున్న చర్యలకు ప్రశంసలు**
**– అనంతపురం అనిల్ కుమార్ ను అభినందించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. వి., అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న**
**ప్రజాభూమి బ్యూరో, అనంతపురము**



పక్షులను రక్షించడానికి 1.40 లక్షల మానవ నిర్మిత గూళ్ళ ఏర్పాటు చేసి హార్వర్డ్ వరల్డ్ రికార్డ్స్ లో నమోదు కావడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. వి., అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న ప్రశంసించారు. గ్రీన్ ఆర్మీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అనంతపురం అనిల్ కుమార్ పక్షులను రక్షించడానికి 1.40 లక్షల మానవ నిర్మిత గూళ్ళను ఏర్పాటు చేశారు. ఈ బృహత్తర కార్యక్రమం యూకే (లండన్)కు చెందిన హార్వర్డ్ వరల్డ్ రికార్డ్స్ లో నమోదైంది. అందుకు సంబంధించిన సర్టిఫికెట్ ను హార్వర్డ్ వరల్డ్ రికార్డ్స్ సంస్థ అందించింది. ఈ ఈ నేపథ్యంలో గురువారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్ లను అనంతపురం అనిల్ కుమార్ కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పక్షులను రక్షించడానికి మానవ నిర్మిత గూళ్ళు ఏర్పాటు చేయడం గొప్పదన్నారు. అనంతరం గ్రీన్ ఆర్మీ స్వచ్ఛంద సంస్థ అనంతపురం అనిల్ కుమార్ మాట్లాడుతూ, అనంతపురం నగరంలో గ్రీన్ ఆర్మీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పక్షులను రక్షించడానికి 1.40 లక్షల మానవ నిర్మిత గూళ్ళను ఏర్పాటు చేశామన్నారు. ఈ విషయమై యూకే (లండన్)కు చెందిన హార్వర్డ్ వరల్డ్ రికార్డ్స్ కు గత ఏడాది సెప్టెంబర్ లో దరఖాస్తు చేయగా, ఆ సంస్థ ప్రతినిధులు ఇక్కడికి వచ్చి పరిశీలన చేసి డాక్యుమెంట్స్ ఎవిడెన్స్ క్రాస్ చెక్ చేసుకుని రికార్డ్స్ నమోదు చేయడం జరిగిందన్నారు. అందుకు సంబంధించి హార్వర్డ్ వరల్డ్ రికార్డ్స్ సర్టిఫికెట్ ను సంస్థ తాజాగా అందించడం జరిగిందని, ఈ రోజు జిల్లా కలెక్టర్ ను కలిసి ఈ విషయం తెలియజేయగా జిల్లా కలెక్టర్ అభినందించారని, ఇందుకు జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎక్కడా లేని విధంగా సహజ కొబ్బరి కాయతో 1.40 లక్షల మానవ నిర్మిత గూళ్ళను ఏర్పాటు చేయడం జరగగా, అందులో 2.50 లక్షల పిచ్చుకలు జన్మించాయని అనంతపురం అనిల్ కుమార్ తెలిపారు. అలాగే ప్రతి ఇంటా ఓ చెట్టు, ప్రతి ఇంటిపై మన జెండా అనే పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

# సీనియర్ జర్నలిస్ట్ దేవినేని ప్రసాద్ జ్ఞాపకార్థం అన్నదానం

**ప్రజాభూమి, అనంతపురము**



సీనియర్ పాత్రికేయులు, ప్రెస్ క్లబ్ పెద్దాయన దేవినేని ప్రసాద్ జ్ఞాపకార్థం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి ముందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దేవినేని ప్రసాద్ మృతి చెంది 11వ రోజులైన సందర్భంగా ఆయన స్నేహితులైన శ్రీ పొట్టి శ్రీరాములు హైస్కూల్ పదో తరగతి బ్యాచ్ క్లాస్మేట్స్, బంధువులు కలసి అన్నదాన కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ.. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో భానుమూర్తి, రిటైర్డ్ టీచర్ పుట్లూరు శ్రీరాములు, రఘురామ్, బాబా, మహమ్మద్ బాషా, ఏ సి ఎస్. ప్రసాద్, జీవి. ప్రసాద్, చలపతి, శేష సైనం, ఆదినారాయణ, గోవిందు, రేపటి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతి

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**

హిందూపురం– మలుగూరు రైల్వే స్టేషన్ మధ్యలో గురువారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం రైలు పట్టాలపై లభ్యమైనట్లు రైల్వే పోలీసులు తెలిపారు. ఈ విషయంపై రైల్వే ఎస్ఐ బాలాజీ నాయక్ వివరాలను వెల్లడిస్తూ మృతుడు సుమారు 35–40 సంవత్సరాల వయస్సు గత శవం వ్యక్తి రైల్వే ట్రాకు మధ్య ఉన్నట్లు ట్రాకు పరిశీలనకు వెళ్లిన రైల్వే కీ మ్యాన్ గుర్తించి సమాచారం అందించారు. వెంటనే అక్కడికి వెళ్లి పరిశీలన చేసి, కేసు నమోదు చేసుకుని, పోస్టు మార్టం నిమిత్తం మృత దేహాన్ని జిల్లా ప్రభుత్వ అసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మృతుడి ఆనవాళు గుర్తించగలిగిన వ్యక్తులు రైల్వే పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని ఎస్సై సూచించారు.

# సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న బిజెపి నాయకులు

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**



సంక్రాంతి సందర్భంగా ధర్మవరంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ నేతృత్వంలో ప్రత్యేకంగా నిర్వహించిన సంబరాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న బిజెపి, బి జె వై ఎం నాయకులు హాజరుకాగా హిందూపురం కు చెందిన ఆయా విభాగాల నాయకులు సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్నారు. హిందూపురం నుండి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ సెంట్రల్ సీడ్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో పార్టీ స్థితిగతుల గురించి నాయకులు కార్యకర్తల క్షేమ సమాచారాల గురించి అడిగి తెలుసుకున్నారు, అనంతరం సంక్రాంతి సంబరాలు లో భాగంగా ఆటల పోటీలు, వాయిద్య పోటీల్లో ఆయన పాల్గొనడం జరిగినది . ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రవితేజారెడ్డి, పెనుకొండ నాయకులు వేదవ్యాస్ స్వామి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పి. బాలగోపాల్, యువమోర్చా జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ వినయ్ , స్థానిక నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 19న యోగి వేమన జయంతి వేడుకలు

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**

శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు ఆశీస్సులతో హిందూపురం పట్టణం లో ఈ నెల 19వ తేదీన యోగి వేమన జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పామిశెట్టి ఆదినారాయణ తెలిపారు. అదే రోజు వేమన భగవాన్ చిత్ర పటం ఊరేగింపు జరుగుతుందన్నారు. ఊరేగింపు ముద్దిరెడ్డి పల్లి భాగ్య నగర్ నుండి ప్రారంభమై వాల్మీకి సర్కిల్ వరకు అంగరంగ వైభవంగా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి, హిందూ జ్ఞాన వేదిక, రెడ్డి జేఏసీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. హిందూపురం పట్టణం లోని ప్రజలు అందరూ యోగి వేమన జయంతి వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. వేమన యోగి కాదని, సాక్షాత్తు భగవంతుడని తెలియజేయడమే ఈ ఊరేగింపు ముఖ్య ఉద్దేశమన్నారు.

# జవ్వాజి ఆధ్వర్యంలో డి పి ఎల్ టోర్నమెంట్

**ప్రజాభూమి మార్కాపురం**



మార్కాపురం మండలం దరిమడుగు గ్రామంలో టిడిపి మండల అధ్యక్షుడు జవ్వాజి రామానుజుల రెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామ యువకులకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. నాలుగు రోజులుగా జరిగిన క్రికెట్ టోర్నమెంట్ లో విరాట్ జుట్టు పై శ్రీరామ్ జుట్టు గెలిపొందారు. ఫైనల్ మ్యాచ్ లో శ్రీరామ్ జుట్టు, విరాట్ జట్టు తలపడగా విరాట్ జట్టు పై ఫైనల్ మ్యాచ్ లో శ్రీరామ్ జట్టు విజేతగా నిలిచారు. దీంతో విన్నర్ జట్టుకు నగదుతో పాటు ట్రోఫీని,రన్నర్ జట్టుకు నగదుతో పాటు ట్రోఫీని మండల అధ్యక్షుడు జవ్వాజి రామానుజుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.గెలిపొందిన జట్టు మాట్లాడుతూసంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామ యువకులకు దరిమడుగు ప్రీమియర్ లీగ్ నిర్వాహకులకి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. గ్రామ యువతను ప్రోత్సహించిన టిడిపి మండల అధ్యక్షులు జవ్వాజి రామానుజల రెడ్డికి వారు ధన్యవాదాలు తెలియజేశారు. మొదటి బహుమతి పదివేల రూపాయలు నగదు ను అందజేసిన వారు జార్జ్ కాలేజ్ ఏవో జవ్వాజి రామానుజుల రెడ్డి రెండోవ బహుమతి 5000 రూపాయలు అందజేసిన వారు తొలిచూరి అల్లూరయ్య, బొడ్డు చిన్న పెద్దన్న, బెస్ట్ సిరీస్ బెస్ట్ బౌలర్ బెస్ట్ రన్నర్స్ కి బహుమతులు అందజేసిన వారు దూదేకుల ఖాజావలి, ఈ కార్యక్రమంలో ముదిరెడ్డి అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో నాలుగు రోజులపాటు గ్రౌండ్ శుభ్రం చేస్తూ యువకులకు క్రికెట్ ఆటకి ఎటువంటిఇబ్బందులు లేకుండా చూసినటువంటి పారిశుద్ధ కార్మికులకు బట్టలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జవ్వాజి కృష్ణారెడ్డి, నల్లారెడ్డి బ్రదర్స్, సింహాద్రి గుమ్మ నాగార్జున, గుమ్మ గంగరాజు, పల్లెబోయిన ఎర్రయ్య, జనసేన నాయకులు దూదేకుల చిన్న కాసిం, జవ్వాజి. మల్లికార్జున రెడ్డి, మువ్వ కొండలు, పాల్గొన్నారు.

# అనామకులను.ఖాళీచేయించి..సంపన్నులను వదిలేశారా.

**ప్రజాభూమి మార్కాపురం**

మార్కాపురం పట్టణంలో ఏళ్ల తరబడి నాటుకుపోయిన కబ్జాలను కొంత వరకు తొలగించిన సంప న్నులు నివసించే ప్రాంతాలను వదలివేశారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత నెల రోజుల క్రితం మున్సిపల్ కమిషనర్ పట్టణంలో ఆక్రమణల తొలగింపును సవాలుగా స్వీకరించి తొలగింపు కార్యక్రమానికి నూతన ఒరవడిని సృష్టించారు. ముఖ్యంగా పట్టణంలో కంభం రోడ్డు, దోర్నాల రోడ్ ఆక్రమణలను తొలగించి మున్సిపల్ స్థలాన్ని, ప్రభుత్వ కట్టడాలకు విముక్తి కల్పించారు. ఈ క్రమంలో ఎన్ని అడ్డంకులు ఎదురైనా ధైర్యంగా ముందుకువెళ్లారు. ఈ చర్యలలో పలువురు చిరు వ్యాపారులు ఉపాధిని కోల్పోయారు.పట్టణంలోని కంభం రోడ్డు, ఆర్టీసీ బస్టాండ్ నుండి ఆర్టీసీ డిపో రోడ్డులలో డ్రైనేజి వరకు ఆక్రమణలను నిర్మొహమాటంగా తొలగించారు.దీని పై క్రమంగా పలువురు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని నెహ్రూ బజార్, మున్సిపల్ ఆఫీస్ ఎదురు రోడ్డు, సబ్ రిజిస్టర్ ఆఫీస్,ఆలుగు రోడ్డు 50 అడుగులకు పైగా ఉండాలని ప్రస్తుతం అది 30 అడుగులు కూడా లేదని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డులో శ్రీమంతులు, బడావ్యాపారులు కాబట్టి తగు చర్యలు తీసుకోవడం లేదని విమర్శలువస్తున్నాయి. అదే విధంగా పట్టణం నడిబడ్డులో ఉన్న శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి నాలుగు మండపాలు రోడ్డులో 100 అడుగులకు పైగా ఉండాలి అయితే అధికారులు ఎందుకు స్పందించడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**ప్రజాభూమి మార్కాపురం**



మార్కాపురం పట్నంలో లోని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో లక్కీ షాపింగ్ మాల్ వారి సహకారంతో సంక్రాంతి సందర్భంగా స్థానిక గాంధీ బజార్ లో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని వాసవి క్లబ్ ప్రెసిడెంట్ గాజుల పల్లి ప్రసాద్ సెక్రటరీ పొదర్తి హరి బాబు ,ట్రెజరర్ సూరె శ్రీకాంత్ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గవర్నర్ గోల్డెన్ స్టార్ గంగిశెట్టి కిరణ్ కుమార్ ఇంటర్నేషనల్ మల్టిపుల్ వైస్ ప్రెసిడెంట్ అయిన గోల్డెన్ స్టార్ సూరే ఉమాదేవి , వైస్ గవర్నర్ విఎన్ సూరె సురేంద్ర , రీజనల్ చైర్ పర్సన్ వి ఎన్. నారాయణ వెంకటేశ్వర్లు , రీజినల్ సెక్రెటరీ సూరె కేశవ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ వేముల పిచ్చి రావు, పాలువాది ఆనంద్ , వాసవి క్లబ్ సీనియర్ నాయకులు తటవర్తి శ్రీనివాస్ దోగిపర్తి బాబు పాలువాధి శ్రీనివాస్ , సముద్రాల రమేష్, గార్లపాటి రామకృష్ణ సూరె రామకృష్ణ విచ్చేశారు. ఈ ముగ్గుల పోటీలకు న్యాయ నిర్ణేతలుగా పాలువాది లక్ష్మి గసూరె ఉమా దేవి దోగిపర్తి రాధ వ్యవహరించారు. పోటీలలో గెలుచుకున్న మొదటి మూడు బహుమతులు లక్కీ షాపింగ్ మాల్ వారు చీరలను బహుకరించారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికి వాసవి క్లబ్ ప్రెసిడెంట్ సెక్రటరీ ట్రెజరర్ బహుమతి అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన ప్రతీ ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ద

# సాయిబాబా మందిరంలో పేదలకు బట్టలు పంపిణీ

**ప్రజాభూమి మార్కాపురం**



మార్కాపురం సంక్రాంతి పర్వదిన సందర్భముగా శ్రీ షిర్డీ సాయి బాబా మందిరం నెహ్రూ బజార్ మార్కాపురం నందు బాబా మందిరం, శివాలయం నందు విశేష పూజలు నిర్వహించారు తదుపరి బాబా సూక్తులలో సేవా కార్యక్రమము లో భాగముగా సుమారు 800 మంది పేదలు, వృద్ధులు, వికలాంగులకు, సాధు సన్యాసులకు ధాతల సహాయ సహకారాలతో, దాతల చే వస్త్ర దానము నిర్వహించినారు, ముఖ్య అతిథి గా పి. సుబ్బా రావు సర్కిల్ ఇన్స్పెక్టర్ మార్కాపురం పాల్గొని వారు పలువురికి వస్రదానం చేసినారు ఆ తదుపరి అందరికి ప్రసాద వినియోగం జరిగినది, మందిరం కార్యదర్శి గోపాలుని హరి హర రావు, ప్రెసిడెంట్ పేరం సత్యనారాయణ, కోశాధికారి నాగరాజు, వైస్ ప్రెసిడెంట్ రామడుగు నాగ గోపి, జాయింట్ సెక్రటరీ ఖరీం బాషా, కమిటీ సభ్యులు గోపాలుని కృష్ణా మోహన్, పెద్దన్న సార్, పాలుట్ల మల్లికార్జున రావు, వెంకటేశ్వర రెడ్డి సురే నాగేశ్వర రావు, సాయిబాబామధు,పిచ్చి రావు, చెన్న కేశవులు యువజన కార్యకర్తలు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు మందిరం మేనేజర్ అంగం సతీష్ నాయుడు పర్యవేక్షణ చేసినారు

# కొండూరులో వాలీబాల్ పోటీలు.

**విజేత పలని నగర జట్టు.**
**ప్రజాభూమి, లేపాక్షి**

లేపాక్షి మండల పరిధిలోని కొండూరు ఉన్నత పాఠశాల క్రీడా మైదానం లో చలివెందుల సర్పంచ్ ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ జరిగింది. ఈ టోర్నమెంట్లో 20 జట్లు పోటీ పడగా పలనీ నగర్ టీం , కొండూరు టీం లు ఫైనల్స్ కి అర్హత సాధించాయి, ఉత్కంటగా జరిగిన మ్యాచ్ లో పలని నగర టీం విజేతలుగా నిలిచారు ఈ టోర్నమెంట్ విజేత గా నిలిచిన పళని నగర్ టీం కు 10000/– నగదు బహుమతి అందచేశారు, రన్నర్స్ టీం కొండూరు కు 5000/– నగదు బహుమతి షేక్ సద్దాం అందజేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ, పల్లెటూర్లలో క్రీడల్లో పాల్గొనే స్థాయి నుండి రాష్ట్రస్థాయిలో ఆడే నైపుణ్యాన్ని క్రీడాకారులు అలవర్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రెహ్మాన్, సిసింద్ర , మనోజ్, అజయ్, నారాయణ రెడ్డి, బాబు. దాదాపిర్ తదితరులు పాల్గొన్నారు.



Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, Door No 70-7-28/1a,Krishna Nagar,SBI colonypark,Ramanayyapeta,Kakinada -533003,Andhra Pradeshand Published from Door No 70-7-28/1a,Krishna Nagar,SBI colony park,Ramanayyapeta,Kakinada -533003,Andhra Pradesh Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677